

## ఆడకూతరు పెండ్లికి ఆర్థిక సాయం

నవ తెలంగాణ రాజాపూర్

రాజాపూర్ మండలంలోని గుండ్లపొట్లపల్లి గ్రామపంచాయతీ రంగంబాయి తండకు చెందిన తుల్య నాయక్ కుమార్తె సీత వివాహానికి10,000/- రూపాయలు యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహాయన్ని బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ మండల యువత విభాగం ప్రధాన కార్యదర్శి విజయ్ రాథోడ్, బీబీ నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు బాబీ రాథోడ్, పార్టీ మండల యువ నాయకులు పాండు నాయక్, బాలు నాయక్, గణేశ్ నాయక్, రాజు నాయక్, బాలు నాయక్ , బీబీ నగర్ నాయకులు అరుణ్ నాయక్, లక్ష్మణ్ నాయక్, గోపీచంద్ నాయక్, శేఖర్, సురేష్ నాయక్, వెంకటేష్ నాయక్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
ఆదివారం 19 మార్చి 2023


## 21న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

నవతెలంగాణ-గండీడ్

మైనార్టీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న ఉమ్మడి మండల అభ్యర్థులకు 21వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయని ఎంపీడీవో రుపేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని తెలిపారు.

# యాసంగికి ఊరట

- ఎండుతున్న పంటలకు వర్షాలతో మేలు
- వేరుశనగ, మొక్కజొన్న, మిర్చి రైతులు
- వడగండ్లతో ప్రాణ నష్టం
- బాధిత కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి : సీపీఐ(ఎం) నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు



రైతులకు అకాల వర్షాలు ఊరట నిస్తున్నాయి. ముదురుతున్న ఎండల వల్ల భూగర్భ జలాలు పడిపోయి పంటలు ఎండుదశలో యాసంగి పంటను సాగు చేసిన రైతులల్లో ఆనందం నెలకొన్నది.గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు వేరుశనగ, మొక్కజొన్న, మిర్చి పంటలకు పూర్తిగా లాభదాయకంగా ఉంటుంది. అయితే వడగండ్ల వానలు పడితే యాసంగి పంటలు భారీ నష్టం వాటిల్లే అవకాశాలు ఉన్నాయని రైతులు తెలిపారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. యాసంగి పంటలు చేతికి వచ్చే దశలో ఇటు జూరాల, అటు శ్రీశైలం నీళ్ల అడ గంటాయి. దీంతో పంటలు చేతికి వస్తాయో లేదో అన్న సందేహం రైతులలో ఉండేది. ఇప్పుడా పరిస్థితుల నుంచి



వర్షం బయట పడేసింది. మొన్నటి వరకు జూరాల చివరి ఆయకట్టుకు వారం విడిచి వారం రోజులు నీటిని వదలేవారు.దీంతో చివరి ఆయకట్టు అయిన వీపనగండ్ల, చిన్నంబావి, పెంట్లవెల్లి తదితర ప్రాంతాలకు సాగు నీరు అందేది కాదు.పెసర, వేరుశనగ, మొక్క, చెరుకు వంటి పంటలకు ముప్పు తప్పింది. మరో 15 రోజులు వర్షం లేకున్నా..పంటలు చేతికి వస్తాయి. శ్రీశైలం వెనకి జలాలు పూర్తిగా తగ్గాయి.దీంతో రివర్స్ పంపింగ్ ద్వారా నీటిని వాడుతున్నారు.ఒక కెఎల్ఐ ద్వారా ఒకే పంపును నడిపిస్తున్నారు. దీంతో అచ్చంపేట, కల్వకుర్తి, మిడ్జిల్, నాగర్‌కర్నూల్ వనపర్తి ప్రాంతాలకు సాగునీరు ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పుడు కురిసిన వర్షాలు రైతులకు ఊరటనిస్తోంది. ముఖ్యంగా మిర్చి, పుచ్చకాయ పంటలకు ఎక్కువగా లాబదాయకంగా ఉంటుంది. భూగర్భ జలాలు తగ్గినాయి. బోరుబావులు సైతం ఒట్టి పోతున్న సమయంలో కురిసిన వర్షాల వల్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో ఈ వర్షం వల్ల 50 శాతం దిగుబడి పెరిగే అవకాశాలు ఉన్నాయని వ్యవసాయ అధికారులు సైతం అంటున్నారు.

### వడగండ్లతో కడగండ్లు

జిల్లాలో కురిసిన భారీ వర్షాలతో పాటు వడగండ్లు పడ్డాయి. ముఖ్యంగా పిడుగుపాటుకు ప్రాణ నష్టం జరిగింది. నాగర్‌కర్నూల్ మండలం లింగసానిపల్లి గ్రామానికి చెందిన మేకల కాపరి పిడుగు పడి చనిపోయాడు. 30 మేకలు సైతం మృత్యువాత పడ్డాయి. అనేకచోట్ల మూగ జీవాలు పిడుగుపడి చనిపోయినట్లు తెలుస్తోంది. కొల్లాపూర్,అచ్చంపేట,కల్వకుర్తి ప్రాంతాలలో ఉండే మామిడి తోటలకు భారీ నష్టం వాటిల్లింది. వడగండ్లకు కాయలు రాలిపోయాయి. ముఖ్యంగా వడగండ్ల వల్ల కాయలు మచ్చలుగా మారుతాయి. వీటిని ఎవ్వరూ... కొనుగోలు చేయరు. ఇలా మారిన మామిడి కాయల నుంచి పురుగులు సైతం వస్తాయి.మామిడి సాగు చేసిన కౌలు రైతులకు భారీ నష్టం వాటిల్లిందని రైతులు తెలిపారు.

### బాదిత కుటంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి



అకాల వర్షం వల్ల జిల్లాలో అపార నష్టం వాటిల్లింది. ముఖ్యంగా లింగసాని పల్లి గ్రామానికి చెందిన మేకల కాపరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదు కోవాలి. వారికి నష్ట పరిహారం వచ్చేలా చూడాలి. ముఖ్యం గా మామిడి రైతులకు అపార నష్టం వాటిల్లింది. వీరు ఎంత నష్టపోయారో అంచనావేసి కౌలు రైతులను ఆదుకోవాలి.ప్రభుత్వం వెంటనే నష్టం అంచనాలు తయారు చేసి నిధులు కేటాయించాలి.

వర్ధం పర్వతాలు,
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, నాగర్‌కర్నూల్

## ప్రజా వ్యతిరేక విధానాలను విరమించుకోవాలి

- రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు




నవతెలంగాణ- మిడ్జిల్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు ప్రజావ్యతిరేక విధానాలను విరమించుకోవాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్ లో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య, వ్యవసాయ రైతు సంఘం ఆధ్వర్యంలో సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ రాములు మాట్లాడుతూ ఏప్రిల్ 5న ఢిల్లీలో కార్మిక హక్కులు కార్మిక చట్టాల రక్షణ నాలుగు లేబర్ కోడ్స్ రద్దు విద్యుత్ సవరణ బిల్లు 2022 ఉప సంహరణ, ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ కేటాయింపులు, పని దినాలు 200 పెంచాలని కనీసం రోజుకు 600 నిర్ణయించాలని తెలిపారు. ధరల పెరుగుదల నియంత్రించడం కోసం ఢిల్లీలో నిర్వహిస్తున్న ధర్నాకు కార్మికులందరూ తరలి రావాలని పిలుపునిచ్చారు. రైతు పండించే అన్ని ఉత్పత్తులు కనీసం మద్దతు ధర ద్వారా నిర్ణయించి కొనుగోలు గ్యారెంటీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జగన్ ,వెంకటయ్య యాదయ్య పంచాయతీ కార్మికులు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా రెండవ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష

బాలానగర్ : బాలానగర్ మండల కేంద్రంలో శనివారం జరుగుతున్న ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్షల్లో గాను 397 మంది గాను 386 మంది హాజరైనట్లు పరీక్ష నిర్వాహకులు తెలిపారు. 34 మంది విద్యార్థులకు గాను 30 మంది హాజరైనట్లు పరీక్షా నిర్వాహకులు తెలిపారు.

## అకాల వర్షం అపార నష్టం



నవ తెలంగాణ - బాలానగర్

మహబూబ్నగర్ జిల్లాలో శుక్రవారం రాత్రి కుడిచిన వడగండ్ల వర్షం కి చేతికి వచ్చిన మామిడికాయలు నేలపాలు అయ్యాయని రైతులు అన్నారు. శుక్రవారం రాత్రి అకాల వర్షం తో మామిడి వరి పలు కూరగాయల తోటలకు అపార నష్టం జరిగినట్లు రైతులు శనివారం తెలిపారు. చేతికి వచ్చిన పంట నేల పాలు కావడంతో కొనుగోలు కౌలు రైతులు అవేదన వ్యక్తం చేశారు. బాలానగర్ మండల పరిధిలోని ఉమ్మడి మండలంలో పలు మామిడి తోటలో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

## జడ్చర్లలో గుర్తు తెలియని శవం లభ్యం

నవ తెలంగాణ- జడ్చర్ల



జడ్చర్ల పట్టణంలో ని మహబూబ్‌నగర్ ప్రధాన రహదారి సమీపంలో గుర్తుతెలియని మహిళా శివమై పడి ఉండడం శనివారం స్థానికులు గుర్తించారు. వార్డు కౌన్సిలర్ చైతన్య స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ లెనిన్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని నిర్వహించారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... శనివారం తెల్లవారుజామున ఒంటిగంట ప్రాంతంలో మహిళ రోడ్డుపై వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో రోడ్డు పక్కన పడి చనిపోయినట్లు ఆనవాలు కనిపిస్తున్నాయన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని బాదేపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించామని ఫిర్యాదులు లేకపోవడంతో ఆస్పత్రి మార్చురీలో ఉంచామని ఎవరైనా గుర్తిస్తే జడ్చర్ల పోలీస్ స్టేషన్లో సంప్రదించవలసిందిగా ఆయన కోరారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం



నవతెలంగాణ-గండీడ్

మండలంలోని చిన్నవార్వాల్ గ్రామంలో శనివారం పట్లోళ్ల శ్రీనివాస్ రెడ్డి రిటైర్డ్ వీఆర్ఓ జ్ఞాపకార్థం మెగా ఉచిత వైద్య చికిత్స శిబిరం బీసీ కమ్యూనిటీ భవనంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం4గంటల వరకు ఎస్వీఎస్ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ మహబూబ్ నగర్ వారిచే నిర్వహించారు.దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్న పేద ప్రజలకు హాస్పిటల్ నందు చేర్చుకొని ఉచితంగా సాధారణ చికిత్సలు అందించి ఐదు రోజులపాటు చికిత్సలు అందించి సలహాలు,సూచనలు అందించి డిశ్చార్జి చేస్తామని తెలిపారు. కంటి ఆపరేషన్ చేయించు కునే వారు తమ ఆరోగ్యశ్రీ కార్డు, తెల్ల రేషన్ కార్డ్ తీసుకొని రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల జడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి,వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్,గ్రామసర్పంచ్ అంజమ్మ,బోయిని బాలకృష్ణయ్య ఉపసర్పంచ్,భాస్కర్ రెడ్డి,వైద్య బృందం,గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలో తిర్మలాపూర్ గ్రామపంచాయతీలో చుక్క యాదమ్మ(62) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం యువ నేత చించోడ్ అభిమన్యు రెడ్డి తెలిపారు. అనంతరం అంత్యక్రియల ఖర్చుల కోసం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో అభిమన్యు యువసేన మండల అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, యువత అధ్యక్షులు బంగారి వెంకటేష్, రైతు బంధు గ్రామ అధ్యక్షులు చుక్క మల్లేష్, యెన్నం కుమార్, ఇస్తారయ్య చుక్క తిరుపతయ్య, రాధాకృష్ణ గౌడ్, మల్లేష్, యాదయ్య ఆంజనేయులు, యాదయ్య, శివుడు నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా బాలయ్య



నవతెలంగాణ- బాలానగర్

తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ముది రాజ్ ఆధ్వర్యంలో శనివారం బాలా నగర్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గా గుడిసె బాలయ్య ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమం లో జడ్చర్ల టిఆర్ఎస్ సీనియర్ నాయకులు దోరెపల్లి రవేందర్ ,నవాబ్ పేట మండల టిఆర్ఎస్పార్టీ ప్రెసి డెంట్ మాడెమోని నర్సింలు బాలనగర్ మండలానికి చెందిన బైరామోని కృష్ణయ్య, బైరామోని శ్రీనివాసులు, కొల్లూరు హనుమంతు,బంటు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ కార్డుదరులు అప్డేట్ చేసుకోండి

- రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామరావు



మహబూబ్ నగర్ : ఐదేళ్ల దాటిన ఆధార్ కార్డుదారులందరూ అప్డేట్ చేసుకోవాలని జిల్లా రెవెన్యూ అదన కలెక్టర్ సీతారామారావు అన్నారు. శనివారం ఆయన కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ ఆధార్ అప్డేట్ చేసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని, ముఖ్యంగా ఏదైనా ప్రభుత్వ పథకాల లబ్ధిని పొందేందుకు, అదేవిధంగా బ్యాంకులలో, ఇతర ఎలాంటి ప్రయోజనాలు పొందాలన్న ఆధార్ అపడేషన్ తప్పనిసరి అని అన్నారు.ముఖ్యంగా జిల్లాలో ఆధార్ అప్డేషన్ కోసం ఇదివరకే ప్రజలకు విస్తృతంగా తెలియజేయడం జరిగిందని, ఇప్పటివరకు 2.6శాతం మాత్రమే డాక్యుమెంట్ అప్ డేషన్ చేశారన్నారు. ఇంకా 3,40,261 ఆధార్ కార్డులను అప్డేట్ చేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. దీంతోపాటు ,చిన్న పిల్లలకు సంబంధించి 3 వేల ఆధార్ అప్ డేషన్ పెండింగ్లో ఉన్నాయని, వీరందరూ అంగన్వాడి కేంద్రాలలో నమోదై ఉన్నారని, వీటిని వెంటనే అప్ డేట్ చేయాల్సిందిగా ఆయన ఆదేశించారు. దీంతోపాటు , బయోమెట్రిక్ మాండేటరీ సంబంధించిన కార్డులు పాఠశాల స్థాయిలో పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. ఆదనపు కలెక్టర్ వెల్లడించారు.అడిషనల్ ఎప్పీ రాములు, ఈడీఎం చంద్రశేఖర్ ,డీఆర్డిఏ యాదయ్య, జిల్లా సంక్షేమ అధికారిని జరిన బేగం ,ఎస్ఐసిడిఐ ఓ మూర్తి, డిఈఓ యాదయ్యడి ఎం హెచ్ ఓ డాక్టర్ కృష్ణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్ ,ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ పాండు, డిపిఓ వెంకటేశ్వర్లు, హాజరయ్యారు.

## బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి : సీఐటీయూ






హన్వాడ : కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాల్సిన అవసరం ఉందని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ అన్నారు. శనివారం మండల పరిధిలోని మునుమోక్షం గ్రామంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ కూలీల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సీఐటీయూ , వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో అనేక రూపాల్లో గ్రామాలలో బస్తీలలో నిరసన కార్యక్రమాలు గ్రామ సభలు చేపట్టమన్నారు.కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలన్నారు. రైతులకు అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించా లన్నారు. పేద మధ్యతరగతి వారికి ఒకేసారి కేంద్ర ప్రభుత్వం రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను 2022 చట్టాన్ని విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని అన్నారు. మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పని కల్పించాలని కనీస వేతనం 600కు తగ్గకుండా 200 పని దినాలను పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అట్టడుగు వర్గాల ప్రజలను కేంద్ర ప్రభుత్వం అణచివేస్తుందని మండిపడ్డారు. ప్రజలకు కావలసిన విద్య వైద్యాన్ని ఉచితంగా అందుబాటులోకి తీసుకొచ్చి సేవలందించాలని డిమాండ్ చేశారు. అందుకోసం ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కార్యకర్తలు మేధావులు అభిమానులు రైతు సంఘాల నాయకులు, వ్యవసాయ కార్మికులు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మయ్య వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు రాములు, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ప్రశాంత్, శ్రీనాథ్, రైతులు, రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## జీతాలు చెల్లించకుంటే నిరవధిక సమ్మె చేస్తాం : సీఐటీయూ



మహబూబ్ నగర్ : వివో ఏ లకు జీతాలు చెల్లించకుంటే నిరవధిక సమ్మెలోకి వెళ్తామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి తెలిపారు. శనివారం తెలంగాణ ఐకేపీ, వీవోఏ ఉద్యోగుల సంఘం సీఐ టీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 16, 17, 18 తేదీల్లో టోకెన్ సమ్మె ముగిసింది. టీటీడీ కళ్యాణమండపం నుంచి నూతన కలెక్టరేట్ భవనం వరకు పాదయాత్రగా నిర్వహించారు. టిటిడి కళ్యాణమండపం నుంచి పాదయాత్రగా వన్ టౌను, క్రిస్టియన్ పల్లి మీదుగా కలెక్టరేట్ చేరుకొని ధర్నా నిర్వహించి కలెక్టరేట్ ప్రతినిధిగా ఏవో శంకర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ సెర్ప్ సంస్థలో గత 20 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాలలో మహిళా గ్రూపుల ఏర్పాటు చేసి, మహిళలను ఆర్థికంగా సామాజికంగా ఎదుగుదలకు కృషి చేసి, గ్రూపులు ఏర్పాటు చేసి లోన్లు ఇప్పించి తిరిగి బ్యాంకులకు చెల్లింపులు చేస్తూ, గ్రూపుల నిర్మాణము తదితర పనులు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ ఐకేపీ వీవోఏ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు మంజుల, భీమయ్య ,వష్యా బేగం, నాయకులు బి చంద్రకాంత్, రాజ్ కుమార్, వీవోఏ నాయకులు ధర్మా, శ్రీలత, ఆంజనేయులు ,మొగులయ్య కృష్ణ ,వెంకటేష్ వెంకటయ్య పాల్గొన్నారు.

## అధికారంలోకి రాగానే పేద ప్రజల కష్టాలు తీరుస్తాం

- డీసీసీ అధ్యక్షుడు జి.మధుసూదన్ రెడ్డి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ప్రజల శ్రేయస్సు కోసం పనిచేసేది ఏకైక పార్టీ కాంగ్రెస్ అని, అధికారంలోకి రాగానే పేద ప్రజల కష్టాలు తీరుస్తామని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని టీడీగుట్ట 32. 33 వార్డుల్లో ఫక్రుద్దీన్ ఖురేషి, అషఉ ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ చేపట్టనున్న కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూంలు ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని విమర్శించారు. నిత్యావసర ధరలు ఆకాశన్నంటాయని, దీంతో మధ్యతరగతి ప్రజల జీవనానికి ఇబ్బందులు ఏర్పడినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, రూ.500లకే సిలిండర్, ఇళ్ల నిర్మాణానికి రూ.5లక్షల ఆర్థికసాయం అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, సీనియర్ నాయకుడు చంద్రకుమార్ గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత. జిల్లా ప్రచార కార్యదర్శి సీజే బెనహర్, నాయకులు లక్ష్మణ్ యాదవ్, సిరాజ్ ఖాద్రీ, రాములు యాదవ్, పీర్ సాదిక్, అబుబకర్, ఫయాజ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ అందజేత

రాజాపూర్ : మండల కేంద్రానికి చెందిన అభిమన్యు యు వసేన నాయకులు తోపు శ్రీను, బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి చేస్తున్న సేవలను స్ఫూర్తిగా తీసు కొని తన వంతు చిన్న సాయంగా రాజాపూర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠ శాలలో పది పరీక్షలు రాస్తున్న విద్యార్థిని, విద్యా ర్థులకు పరీక్షా ప్యాడ్స్ పంపిణీ చేశారు. అలాగే ఈ సందర్భంగా అభిమాన్యు యువసేన నాయకులు నాజీమ్ బేగ్ తన వంతుగా పాఠ శాల మొదటి ర్యాంక్ సంధించిన వారికి రూ. మూడు వేలు, రెండవ ర్యాంక్ సాధించిన విద్యార్థికి 2000 రూపాయలు నగదు బహుమతి అందిస్తానని నాజీమ్ బేగ్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ ఆనంద్ తోపుశ్రీను కి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అల్లే శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు రచమల్ల యాదగిరి, యూత్ వింగ్ మండల్ అధ్యక్షులు బంగారి వెంకటేష్, పాఠశాల హెడ్ మాస్టర్ ఆనంద్, అభి మన్యు యువసేన ఉపాధ్య క్షులు సున్నపు శ్రీను, హన్మగళ్ల హన్మంత్, నాజీమ్, పాలకొండ నవీన్, వెంకటేష్, రాజు, సురేష్, మన్నూరు అనిల్, వెంకటేష్, ఆనంద్, పాఠశాల నాయకులు పాల్గొన్నారు.


**వేలం ప్రకటన**

మహారాజ శ్రీ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ కోర్టు జడ్జి వనపర్తి సందు
ఇ.పి.నెం. 264/2019

మధ్యను:-
శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, వనపర్తి బ్రాంచి, వనపర్తి. ...డి.హెచ్.ఆర్.
మరియు
శ్రీ కె.నాగేంద్రం, తండ్రి కె.చంద్రయ్య, వయస్సు: 50 సం।।లు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇంటి నెం.42-150/2, వెంగళరావు కాలనీ, వనపర్తి. ...జె.డి.ఆర్ నెం.1

ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా! సదరు పైన తెలిపిన ఇ.పి. యందలి డి.హెచ్.ఆర్. అయిన శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గారు జె.డి.ఆర్.నెం.1 అయిన కె.నాగేంద్రం, తండ్రి కె.చంద్రయ్య గారి నుండి రావలసిన బాకీ బాపతు రూ.17,87,178/- (ఇ.పి. వేసిన తేదీ నుండి వడ్డీ మరియు కోర్టు ఖర్చులు కలిపి లెక్కించవలయును) రూపాయల రాబట్టుటకై పైన తెలిపిన జె.డి.ఆర్.నెం.1 అయిన కె.నాగేంద్రం, తండ్రి కె.చంద్రయ్య గారికి సంబంధించిన దిగువన తెలిపిన షెడ్యూలు స్థిర ఆస్తిని తేది: 29-03-2023 ఉదయం 10:30 గం।। లగాయతు సదరు పైన తెలిపిన కోర్టు వారి సమక్షంలో వేలం వేయబడును. కావున కావలసిన వారు వేలంలో పాల్గొని వేలం పాట పాడుకొనవచ్చును. మిగతా వివరాలకు పై కోర్టు వారి నాజరు వద్ద గాని డి.హెచ్.ఆర్. తరపున న్యాయవాది వద్ద గానీ పొందగలరు.

వేలం వేయు షెడ్యూలు ఆస్తి వివరములు:
వనపర్తి జిల్లా, వెంగళరావు కాలనీ, ఇంటి నెం.42-150/2, బ్లాక్ నెం.42, ప్లాట్ నెం.23, ప్లాటు విస్తీర్ణం 40×30= మొత్తం విస్తీర్ణం 133.33 చ.గ.లు. 23×26=598 చ.అ.లు.ఆర్.సి.సి. బిల్డింగ్.
హద్దులు: తూర్పు: 4 ఫీట్ల వెడల్పుగల దారి మరియు ప్లాట్ నెం.7, పడమర: 3 ఫీట్ల వెడల్పు గల జాయింట్ దారి మరియు ప్లాట్ నెం.29, ఉత్తరం: 30 ఫీట్ల వెడల్పు గల రోడ్డు, దక్షిణం: కొంతల నాగేంద్రం స్థలం.
1) ఫేర్ అసిస్టెంట్ విలువ: రూ.30,00,000/-
2) మార్కెట్ విలువ: రూ.15,75,178/-
3) డి.హెచ్.ఆర్. విలువ: రూ.30,00,000/-
4) జె.డి.ఆర్. విలువ: తెలుపలేదు
5) ఈ.సి.: ఏ విధమైన అన్యాక్రాంతములు లేవు.
(కోర్టు వారి అనుమతితో)
ఇట్లు,
సం/- గోపాల్ రెడ్డి, అడ్వకేట్,
ఇ.నం.38-25, 4వ అంతస్తు,
శ్రీ బొమ్మిరెడ్డి కాంప్లెక్స్, వల్లభ్‌నగర్,
వనపర్తి టౌన్ & జిల్లా. సెల్: 9490007106



**BEFORE THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL-CUM-1 st ADDL. DISTRICT JUDGE, SANGAREDDY DISTRICT AT: SANGAREDDY**

M.V. O.P No. 167 OF 2021

Between:
Chepuri Puniyavathi &others ....Petitioner/Claimant
AND
Syed Javeed & others ....Respondents/Respondents

**NOTICE**

To,
1. Abdul Azim S/o. Mohammed sab Aged : 54 yrs, Occ: Business R/o. H.No.1-7, Pyalamaddi Village, Kodangal Mandal, Mahabubnagar District.

Sir,

Please take Notice that, the Plaintiff has filed above case for compensation against the accidental death of Chepuri Shankaraiah on 19-04-2019 and the driver of crime vehicle lorry No. AP16 TW 5898 drove negligent manner and dashed the said Chepuri Shankaraiah on 19-04-2019 while crossing I.B Signal, Sangareddy Town. The Hon'ble Court has ordered to publish the Notice on above Respondent No. 2, who is owner of crime vehicle No. AP16 TW 5898 i.e to be published in Nava Telangana Telugu Daily News Paper for his appearance on 31.03.2023 at 10:30 AM before the said Hon'ble Court. Hence, if anyone has objection make it convenient to appear before the Junior Civil Judge, at Narayanakhed on the said date and time otherwise, the case will be decided on merits and on the material available, in your absence.

//By Orders of the Court//

B. SRINIVAS
ADVOCATE,
SANGAREDDY
Cell : 9618458785



## కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ

కొత్తకోట : కార్యకర్తలకు బీఆర్ ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కావాలి చంద్ర శేఖర్ రోడ్డు ప్రమాదంలో మరణించారు. బీఆర్ఎస్ పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటూ పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా వచ్చిన 2లక్షల రూపాయల చెక్కును దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి నేరుగా ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, కనిమెట్ట సర్పంచ్ గాదం రాణి, గ్రామ అధ్యక్షుడు కొటేశ్వర్ రెడ్డి, రమేష్, అంజి, బాబు తదితరులు పాల్గొన్నారు..



## ఆత్మకూరులో భారీ వర్షం

నవ తెలంగాణ -ఆత్మకూరు.

ఆత్మకూరు పట్టణంలోని శనివారం మధ్యాహ్నం దాదాపు గంటపాటు ఉరుములతో కూడిన భారీ వర్షం పడినది. అక్కడక్కడ వడగండ్లు కూడా పడినవి, పట్టణంలోని వాసవి కాలనీ నందు మురికి నీరు కాలువలలో పేరుకుపోవడంతో నీరు నిలిచి రోడ్లపై మరియు ఇళ్లలోకి ప్రవేశించాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న కౌన్సిలర్ వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి ,మున్సిపల్ సిబ్బందితో కాలువ లోని చెత్తను, తీసేసి నీటిని నిలువ లేకుండా చూశారు.

# ప్రభుత్వ స్థలం మాయం చేసేందుకు రంగం సిద్ధం

- లే అవుట్లో ప్రభుత్వ భూమి..!
- ఇతరుల పేరుమీద కొంత స్థలం రిజిస్ట్రేషన్ !

నవతెలంగాణ -జడ్చర్ల

జడ్చర్ల మున్సిపాలిటీలో మరో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించేందుకు కొందరు రంగం సిద్ధం చేసుకున్నారు. అయితే ఈసారి పార్టీలక తీతంగా పార్టీల మద్దతుదారులు ప్రభుత్వ స్థలాన్ని కాజేసేందుకు ఎత్తుగడ వేయడంతో కాలనీవాసులు తిరగబడడంతో అది కాస్త బహిర్గతం అయ్యింది... కాలనీవాసుల







కథనం మేరకు వివరా లు ఇలా ఉన్నాయి. జడ్చర్ల పట్టణంలోని 25 వ వార్డులో గల సర్వే నెంబర్ 275లో దాదాపు 13 1/2 గంటలు అంటే 1655 గజాల భూమిని 1989వ సంవత్సరంలో వెంచర్ ఏర్పాటు సమయంలో అప్పుడున్న గ్రామపంచాయతీకి ప్రజల అవసరాల నిమిత్తం అభివృద్ధి కొరకు వదిలేశారు. ఇన్నాళ్లు ఆ భూమిని ప్రభుత్వ భూమి గానీ అందరూ పరిగణిస్తూ వస్తున్న కొందరు మాత్రం ఆ భూమిని లోపలే తప్పుడు డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్లు చేసుకొని ఇతరులకు రిజిస్ట్రేషన్ లో సృష్టించి డాక్యుమెంట్ క్రియేట్ చేసి పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. 2017లో ఒక వర్గానికి చెందిన వ్యక్తి దాదాపు 200 గజాల స్థలాన్ని ఇతరుల పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించినట్లు ఇటీవల డాక్యుమెంట్ తీసుకొని రావడంతో కాలనీవాసులు కంగుతిన్నట్లు తెలిపారు. కానీ ఆ డాక్యుమెంట్లో సర్వేనెంబర్ 277/అ/ఆ ఉండగా ఇదే తమ స్థలమని ప్రభుత్వ స్థలంలో కంచ వేసింది పేర్కొన్నారు. కానీ అప్పట్లో కావేరమ్మ పేట గ్రామ పంచాయతీగ ఉన్నప్పుడు సర్పంచి బుక్క వెంకటేశం పాలకవర్గం ఆ స్థలాన్ని ప్రభుత్వ స్థలంగా గుర్తించి వచ్చిన వారితో వాదించి స్థలానికి ఫినిషింగ్ చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం జడ్చర్ల మున్సిపాలిటీగా మారడంతో తిరిగి రెండేళ్ల తర్వాత ప్రభుత్వ స్థలంలో ప్లాట్లు ఉన్నాయని మావి అంటూ కొందరు వచ్చి ఇంటి నిర్మాణం కోసం ఏర్పాటు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. మొన్నటి వరకు ప్రభుత్వ స్థలం అనుకోగా కొత్తగా ఇలా ప్లాట్లు ఉన్నాయని రావడం చూస్తుంటే ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు జరుగుతున్నట్లు అనుమానాలు కలుగుతున్నాయి అన్నారు. ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని ఇప్పటికే మున్సిపాలిటీ రెవెన్యూ పోలీస్ డిపార్ట్మెంట్ లకు వినతి పత్రాలు అందజేశామని కాలనీవాసులు తెలిపారు.

### ప్రభుత్వ స్థలం కొస్తే చర్యలు తప్పవు

సర్వేనెంబర్ 275/1 లో ప్రభుత్వ భూమి ని కొందరు అన్యక్రాంతం చేస్తున్నట్లు మాకు పిర్యాదు అందిన వెంటనే నోటీసులు జారి చేశాం. ప్లాటు యజమానులు తమ ప్లాటు 277లో ఉన్నట్లు తెలిపారు. వాళ్ల డాక్యుమెంట్లు తీసుకురమ్మని చెప్పాం వచ్చిన వెంటనే హద్దులు పరిశీలన చేసి ప్రభుత్వ స్థలానికి కంచె వేయడం జరుగుతుంది. ప్రభుత్వ స్థలాన్ని ఎవరైనా ఆక్రమించాలని చూస్తే చట్టపరమైన చర్యలు తప్పవు.

కమిషనర్ షైక్ మహమ్మద్

## గడువులోపే ఇంటి పన్ను చెల్లించిన అపరాధ రుసుమెందుకూ

నవతెలంగాణ వనపర్తి రూరల్

మున్సిపాలిటీ వారు ఇచ్చినటువంటి గడువు లోపలే ఇంటి పన్ను చెల్లించిన అపరాధ రుసుమెందుకు చెల్లించాలని ఎన్టీఆర్ కాలనీకి చెందిన నందిమల్ల రాములు అన్నారు. ఇంటి నెంబరు 47బి157 గల ఇల్లు రత్నమ్మ పేరున ఉందని మున్సిపాలిటీ వారు ఆరు నెలలకు గాను 324 టాక్స్ విధించగా 24 రూపాయల అపరాధ రుసుము విధించడం ఎందుకని ఆయన ప్రశ్నించారు. ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు ఆరు నెలలని అక్టోబర్ నుంచి మార్చి వరకు ఆరు నెలలకు ఈ రకంగా నిర్ణయించిన గడువులోపే చెల్లిస్తే అపరాధ రుసుము చెల్లించనవసరం లేదన్నారు. ఒకసారి గడువు విధించిన తర్వాత ప్రతినెల ఇంట్రెస్ట్ వేసుకుంటే వస్తే ఏమిటని ఆయన ప్రశ్నించారు లేదంటే నెల నెలకు ఇంటి పన్నులు వసూలు చేయాలని ఆయన అన్నారు

## సీనియర్ కాంగ్రెస్ సీనియర్ నేత కన్నుమూత

నవతెలంగాణ-ఆత్మకూరు



కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ డీసీసీబీ డైరెక్టర్ సింగంపేట కురుమన్న శనివారం మరణించారు. ఇతను కొంతకాలం నుండి కిడ్నీ సంబంధిత చికిత్స పొందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇతను మాజీ ఎమ్మెల్యే వీరారెడ్డికి వీరాభిమాని ఇతని లేని లోటు పార్టీ కి తీరనిలోటని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

## గ్రూప్ 1 పేపర్ లీక్ పై ప్రభుత్వం పై రుద్దడం సరైన పద్ధతి కాదు

నవతెలంగాణ- వనపర్తి రూరల్



టి ఎస్పీ.ఎస్ .సి గ్రూప్1 పేపర్ లీక్ పై ప్రభుత్వం పై రుద్దడం సరైన పద్ధతి కాదని దళిత రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గంధం సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు కావాలని ఉద్దేశపూర్వకంగా పేపర్ లీక్ జరిగిందని ఈ సంఘటనకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి ఎలాంటి సంబంధం లేదని కొందరు ఉద్యోగస్తులు స్వార్థం కోసం ఒకరిద్దరు చేసిన తమ స్వార్థం కొరకు చేసిన తప్పుకు ప్రభుత్వం మీద రుద్దడం సరైనది కాదని ఈ అసత్య ప్రచారాలు పార్టీలందరూ మానుకోవాలని ఆయన అన్నారు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ నోటిఫికేషన్లు వేశారని విద్యార్థుల కు వారి తల్లిదండ్రులకు ప్రజలకు అవగాహన కల్పించాలని అన్ని రాజకీయ పార్టీలను కోరారు భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## రోడ్డుకు మట్టి వేయాలి

నవ తెలంగాణ-ఆత్మకూరు



ఆత్మకూరు మండల పరిధిలోని పిన్నెంచర్ల గ్రామంలో వేసిన సిసి రోడ్డుకు పక్కకు మట్టి వేయాలని సిపిఐ నాయకులు రాబర్ట్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో వేసిన కాంట్రాక్టర్ ఆర్.ఆర్. ఆర్. నిర్వహించారని ఇలా రోడ్డు పక్కన మట్టి లేకపోవడం వలన వృద్ధులు ఇబ్బంది పడుతున్నారని, మరియు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. కావున వెంబటే రోడ్డు పక్కన మట్టి వేయాలని కోరారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడుగా మేహేందర్ రెడ్డి

నవతెలంగాణ- అమరచింత



అమరచింత కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా కేజీ మహేందర్ రెడ్డిని, అదేవిధంగా మండల ప్రధాన కార్యదర్శిగా కురుమన్న( మస్తీపూర్), అదేవిధంగా ఎస్సీ సెల్ మండల అధ్యక్షునిగా ప్రకాశంల ను నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వాకిట శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజ్ గౌడ్, పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి అయూబ్ ఖాన్ ల సమక్షంలో నూతన మండల కమిటీ నీ శనివారం అమరచింత కాంగ్రెస్ పార్టీ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, యువజన మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్యామ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు పోసిగిరి విష్ణు, నాగు నాయక్, లక్ష్మీ కాంత్ రెడ్డి, తోఫిక్, కృష్ణా నాయక్ నాయకులు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## అధికారులకు ప్రజాప్రతినిధులకు అవగాహన సదస్సు

నవ తెలంగాణ- పీపనగండ్ల



మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఉమ్మడి మండల పంచాయతీ కార్యద ర్శులకు, సర్పంచులకు 2023 ,2024, సంవత్సరానికి 15 ఆర్థిక సంఘం రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఓ రఘు రెడ్డి శిక్షణ ఇచ్చారు. నిధులపై 9 గొలుసులలో ఒకటి లేదా రెండు గొలుసులను లక్ష్యంగా ఎంచుకొని ఆయా గ్రామ అవసరం నృత్య నిధులు బట్టి ప్రణాళిక తయారు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవోలు కథలప్ప, ఎంపీ ఓ బద్రీనాథ్ చిన్నంబావి ఎంపీడీవో రవి నారాయణ ఎంపీ ఓ, పంచాయతీ కార్యదర్శులు ఆ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు

# నిబంధనలను పాటిస్తే ప్రమాదాల నివారణ

నవతెలంగాణ - వనపర్తి



ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు గణనీయంగా తగ్గించవచ్చని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. శనివారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ మీటింగ్ హల్ లో రహదారి భద్రత కార్యక్రమాలపై డి అర్ ఎస్ సి డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి తో కలిసి రహదారి భద్రత కార్యక్రమాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బైకులు ర్యాష్గా నడిపిస్తుంటారని ట్రాఫిక్ పోలీసులు గమనించి రాష్ డ్రైవింగ్ నిరోధించాలన్నారు. బస్సు లారీ డ్రైవర్లకు హెల్త్ క్యాంపులు నిర్వహించి వారి ఆరోగ్య పరిస్థితిపై చర్యలు తీసుకోవాలన్నారు. కంటి పరీక్షలు ఏర్పాటు చేసి బస్సు డ్రైవర్ల కంటి పరీక్షలు నిర్వహించాలన్నారు. కెపాసిటీ మించి వాహనాలు నడుపుతున్నారని వాటిని నిరోధించాలన్నారు. జాతీయ రహదారిపై ఆటోలను నిషేధించాలని కలెక్టర్ తెలిపారు. అప్రోచ్ రోడ్ దగ్గర స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలకు ట్రాఫిక్ పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎస్పీ మాట్లాడుతూ జాతీయ రహదారి ప్రాంతాలైన పెబ్బేరు, కొత్తకోట, పెద్దమందడి ప్రాంతాల పోలీస్ స్టేషన్లో పరిధిలోని ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. వెల్టూర్ ఎక్స్ రోడ్ దగ్గర ప్రమాదాలు జరగకుండా ఇంజనీర్లు తగు చర్యలు తీసుకోవాలన్నారు. వెల్టూరు, కని మెట్ట ఎక్స్ రోడ్, పాలెం డాబా, మదర్ తెరిసా జంక్షన్, అమడ బాకుల, ఆర్కే డాబా, ఫ్లై ఓవర్ బ్రిడ్జి, తోమాలపల్లి, ఆనంద భవన్ ఎక్స్ రోడ్, బైపాస్, రంగాపూర్ ఎక్స్ రోడ్ దగ్గర ప్రమాదాలు జరగకుండా చూడా లన్నారు. జాతీయ రహదారిపై సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, రోడ్ల మైనర్ రిపేర్లు ఉంటే చేయాలని ఆర్ అండ్ బి అధికారికి ఏఎస్పీ షాకీర్ హుస్సేన్ సూచించారు. అనంతరం డిస్ట్రిక్ట్ లెవెల్ కమిటీ మీటింగ్ ఆర్టీసీ. సమీక్షలో ఆర్టిసి.డిపో మేనేజర్ మాట్లాడుతూ నో పార్కింగ్ నో ఎంట్రీ జోన్ ప్రైవేట్ జీప్ ఆటోలు అపుతున్నారు పోలీస్ వాళ్ళు చర్యలు తీసుకో వలి అని డి. యం. కోరినారు. మరియు తూఫాన్ బండ్లు హైవే లో స్పీడ్ గా వెళుతున్నావి కెపాసిటీ కి మించి తీసుకోని పోతున్నారు అట్టి వాటి పై చర్యలు తీసుకోవలి అని యస్. పి. ని కోరినారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణు గోపాల్, ఎ.యస్. పి. షాకైర్ హుస్సేన్, డిఎస్పీ ఆనంద్ రెడ్డి,ఆర్. అండ్ బి ఈ ఈ దేశ్యా నాయక్, ఆర్. టి. సి. డి. యం. పరమేశ్వరి, ఆర్. టి. ఓ. రమేశ్వర్ రెడ్డి,ఏ. ఓ సాయినాథ్ రెడ్డి,మదన్మోహన్, జాతీయ రహదారుల ఇంజనీర్ సుధాకర్, కమిషనర్లు అనిల్, జాన్ కృపాకర్, ఎంవిఐ అవినాష్, ఏఈలు, అదికారులు తదితరులు పాల్గొన్నారు.

# ' ఐకేపీ, వీవోఏ లకు ఉద్యోగ భద్రత కల్పించాలి'




నవతెలంగాణ -వనపర్తి

ఐకెపి వివోఏ లకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మండ్ల రాజు డిమాండ్ చేశారు. తెలంగాణ ఐకెపి వివోఏ ఉద్యోగుల సంఘం (సీఐటీయూ) వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మూడవరోజు టోకెన్ సమ్మెలో భాగంగా వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మరికుంట పాలకేంద్రం దగ్గర వంట వార్పుతో సమ్మె నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఐకేపీ వీవోఏల ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మండ్ల రాజు ఐకేపీ వీవోఏల సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటయ్య లు మాట్లాడారు. ఐకేపీ వీవోఏల ను ఉద్యోగులు ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కనీస వేతన%శీ% 26000/- రూపాయలు ఇవ్వాలని పది లక్షల సాధారణ బీమా ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఆన్లైన్ పనులు రద్దు చేయాలని ప్రభుత్వం నుండి ఐడి కార్డులు ఇవ్వాలని యూనిఫామ్ ఇవ్వాలన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ఐదు లక్షల బీమ సౌకర్యం కల్పించాలని కోరారు. మహిళా సంఘాల సభ్యులకు బ్యాంకు విఎల్ఆర్ శ్రీనిధి విఎల్ఆర్ డబ్బులు ఇవ్వాలని, అభయహస్తం డబ్బులు అందరికీ తిరిగి ఇవ్వాలన్నారు. ప్రతి గ్రామ కమిటీకి పక్కా భవనం నిర్మించాలన్నారు. ప్రతి వివోఏ కు డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలన్నారు. అధికారుల అక్రమ తొలగింపులు ఆపాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే కాలంలో పెద్ద ఎత్తున పోరాటాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం మరికుంట నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు నందిమల్ల రాములు, ఐకెపి వివో ఎల ఉద్యోగ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్, వివిధ మండలాలు నాయకులు శాంతమ్మ, ఇంద్రావతి, ఈశ్వర్, రంగన్న, రాములు, నరసింహ, శ్రీనివాసులు, రాజ గౌడు, సత్యనారాయణ, బాలరాజు, సతీష్, ఆంజనేయులు, భరత్, రమేష్, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమడబాకుల పులిగుట్టను..గ్రామస్తులకు అప్పజెప్పి అండగా నిలుస్తాం : ఎమ్మెల్యే

కొత్తకోట : అమాడబాకుల గ్రామస్తులకు పులిగుట్టను అప్పజెప్పి.. కాంట్రాక్టర్ కు వెనక్కి పంపి.. గ్రామస్తులకు అండగా నిలిచి పులిగుట్టను అప్పచెబుతామని దేవరకద్ర శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం కొత్తకోట మండలం లోని అమడబాకుల గ్రామ పులిగుట్టను సందర్శించి గ్రామస్తులతో మాట్లాడి..వారి అభిప్రాయాలను తెలుసుకుని.. వారికి మనోధైర్యాన్ని ఇచ్చారు. పులిగుట్టకు ఒకవైపు ఎనుగుంట రిజర్వాయర్ ఉందని..మరోవైపు మోడల్ స్కూల్ ఉందని.. ఇంకొక వైపు సబ్ స్టేషన్ ఉందని..పులిగుట్ట ను త్రవ్వితే.. రిజర్వాయర్ను కోల్పోతామని..రిజర్వాయర్ ద్వారా మత్స్యకారులకు సంబంధించిన వెయ్యి కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయని..గొర్రెల కాపరులకు చెందిన మరో 500 కుటుంబాలు జీవనోపాధి పొందుతు న్నారని..సబ్ స్టేషన్ ద్వారా రైతాంగానికి పంటలు పండుతున్నాయని..పులిగుట్ట మాయమైతే మా జీవితాలు రోడ్డున పడతాయని గ్రామస్తులు ఎమ్మెల్యే ఆలన్న ముందు ప్రస్తావించగా సానుకూలంగా స్పందించారు. గ్రామస్తుల వైపే తాను ఉంటానని..కాంట్రాక్టర్ కు వ్యతిరేకంగా కోర్టు తీర్పు సాధించేవరకు న్యాయపోరాటం చేసి విజయం సాధిస్తామని.. కోర్టుకు సంబంధించిన సగం ఖర్చులు తానే భరిస్తామని ఎమ్మెల్యే ఆలన్న చెప్పడం విశేషం.22 సంవత్సరాల క్రితం వచ్చిన కాంట్రాక్టును..కాంట్రాక్టర్ ఆరు నెలల క్రితమే తెరపైకి తీసుకొస్తే మంత్రి నిరంజన్ రెడ్డి వద్ద..అప్పటి కలెక్టర్ యాస్మిన్ భాష వద్ద ప్రస్తావించి పనులను ఆపడం జరిగిందని ఎమ్మెల్యే ఆలన్న గుర్తు చేశారు. చేసేదేమీ లేకా కాంట్రాక్టర్.. కోర్టును ఆశ్రయించి గ్రామస్తులకు ఇబ్బందులకు గురి చేస్తున్నాడని..కాంట్రాక్టర్ ఆటలు సాగనీయకుండా కోర్టు తీర్పు సాధించేవరకు న్యాయపోరాటంలో తాను ముందుండి విజయం సాధించి కాంట్రాక్టర్ ను వెనక్కి పంపిస్తామని అన్నారు.ఆమడబాకుల గ్రామస్తుల ఆరాధ్య దైవమైన.. పులిగుట్టను గ్రామస్తులకు అంకితం చేసి..తమ సత్తాను చాటుతామని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి చెప్పారు.కొందరు రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పులిగుట్టను అడ్డం పెట్టుకొని రాజకీయం చేసే ప్రయత్నం చేస్తారని..వారి ఉచ్చులో పడవద్దు అని ఎమ్మెల్యే ఆలన్న గ్రామస్తులకు సూచించారు.

## 'అఖిలపక్ష బందును విజయవంతం చేయండి '

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : ఈనెల 6న అమ్రాబాద్ మండల పరిధిలోని మన్ననూరు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నికిత అనే విద్యార్థి ఏడో తరగతి చదువు తున్న విద్యార్థిని అదే పాఠశాలలో హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించిన సంఘటన అందరికీ తెలిసిందే ... చనిపోయిన నికిత దళిత రాలు కావున పాఠశాల యాజమాన్యం ఆత్మ హత్యగా చిత్రీకించి వారి కుటుంబానికి మృతదేహా న్ని అప్ప చెప్పడం బాధాకరమైన విషయమని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు జట్టి ధర్మరాజు , ఎంఎస్పి జిల్లా కన్వీనర్ గూట విజయ్ ఖండించారు . శనివారం నాగర్ కర్నూల్ లోని సింగిల్ విండో కార్యాలయంలో అఖిలపక్ష పార్టీలతో సమా వేశం నిర్వహించారు సందర్భంగా వారు మాట్లాడుతూ నికిత మృతి హత్య ఆత్మహత్య తేల్చేం దుకు గత వారం రోజుల నుండి అఖిలపక్ష ఆధ్వర్యం లో అచ్చంపేట ప్రాంతంలో ఆందోళన కార్యక్ర మాలు చేస్తే అక్కడి పోలీసు అధికారులు స్పందించి రీ పోస్టుమార్టం చేశారని , అప్పుడే నిఖితది హత్యగా తెలిసిపోయిందన్నారు . ఈ పోరాట మంతా ఎమ్మార్పీఎస్ నేత మందకృష్ణ మాదిగ బాధిత కుటుంబాలను పరామర్శించి జరిగిన సంఘ టన స్థలాన్ని పరిశీలించి హత్య చేశారని నిర్ధారణ చేసిన తర్వాతనే అధికార యంత్రాంగం చేసిన తప్పులను కప్పిపుచ్చు కోవడానికి నానా తంటాలు పడుతున్నారని నికిత హత్య పై జరిగిన కుట్రలు బహిర్గతం చేసి నిందితులకు శిక్ష పడేందుకు ఈనెల 25వ తేదీన జిల్లా కేంద్రంలో అఖిలపక్ష ఆధ్వర్యంలో బందుకు పిలుపునివ్వడం చేశామని అందరూ సహకరించి నికిత కుటుంబానికి న్యాయం కొరకు పోరాడాలని వారు పిలుపునిచ్చారు . అఖిలపక్ష ఆధ్వర్యంలో చేపట్టే బందును విజయవంతం చేయాలని నికిత కుటుంబానికి భరోసా కల్పిం చాలని వారు పిలుపునిచ్చారు. సమావేశంలో ఎంఎస్పి నాయకులు కరిగెల దశరథం, నల గంటి నాగన్న , ఉమ్మడి జిల్లా ఎంఎస్పి ఇన్చార్జి టైగర్ జంగయ్య , బాబు జగ్జీవన్ రావ్ విగ్రహ కమిటీ అధ్యక్షులు కొత్తపల్లి వెంకటయ్య , కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలు భాస్కర్ , యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొడిదల రాము , సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీను , బీసీ సంక్షేమ నాయకులు కోళ్ల నిరంజన్ , టీ ఎస్పీ జిల్లా నాయకులు పృధ్విరాజ్ , బిజెపి జిల్లా నాయకులు ప్రమోద్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులు మోహన్,ఎంఎస్పి మండల నాయకులు తిమ్మ గళ్ళ కురుమయ్య , చిన్నగాల లక్ష్మణ్ , మిద్దె నరసింహ ఉన్నారు.

## ఆత్మకూరు కోర్టులో లోక్ అదాలత్.,

నవతెలంగాణ- ఆత్మకూర్



ఆత్మకూరు పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టు వద్ద శనివారం బ్యాంకు లోక్ అదాలత్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్. శిరీష జూని యర్ సివిల్ జడ్జి, ఆత్మకూర్ లోక్ అదాలత్ సభ్యులు వై. తిప్పారెడ్డి,జి.కె. రాములు మాట్లాడుతూ లోక్ అదాలత్ నందు బ్యాంకు పిఎల్సి,13 కేసు లకు, 2,30,116 రూపాయల విలువగల కేసులు పరిష్కరించబడ్డాయని తెలిపారు. కార్యక్రమంలో అమరచింత యూనియన్ బ్యాంక్ మేనేజర్ సాయి చందు, న్యాయవాదులు ముక్తేశ్వర్, సుదర్శన్ గౌడ్, దినేష్ రెడ్డి, రూపా, రాణి పాల్గొన్నారు.

## 'కార్మిక హక్కులు కార్మిక చట్టాల రక్షణ కోసం పోరాడుదాం '

నవ తెలంగాణ- కొత్తకోట



కార్మిక హక్కులు కార్మిక చట్టాల రక్షణ కోసం నాలుగు లేబర్ కోడ్స్ రద్దు విద్యుత్ సవరణ బిల్లు ఉపసంహరణ కొరకు పోరాటం చేయాలని సిఐటియు వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ పిలుపునిచ్చారు. శనివారం కొత్తకోట మండల కేంద్రంలో హమాలి కార్మికుల ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ కేటాయింపులు పని దినాలు 200 రోజులకు పెంచి కలిసవేతనము 600 రూపాయలు నిర్ణయించడం ధరల పెరుగుదలను నియంత్రించడం రైతు పండించే అన్ని ఉత్పత్తులకు కనీస మద్దతు ధర నిర్ణయించి కొనుగోలుకు గ్యారెంటీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 2014 ఎన్నికల్లో బిజెపి ప్రకటించిన అభివృద్ధి నినాదం కారుమబ్బుల కరిగిపోయిందని ఆయన పేర్కొన్నారు. స్కీం వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని 60 ఏళ్లు పైబడిన అందరికీ పెన్షన్ 10000 రూపాయలు చెల్లించాలని ప్రజా పంపిణీ వ్యవస్థ విస్తరింప చేయాలని కోరారు. పెట్రోల్ డీజిల్ కిరోసిన్ వంట గ్యాస్ లపై కేంద్రం ఎక్సైజ్ సుంకం గణనీయంగా తగ్గించాలని కోరారు. పేద మధ్యతరగతి రైతులకు కేంద్ర ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధనవంతులపై పన్నును విధించాలి కార్పొరేట్ పన్నులు పెంచాలి సంపద పనులను ప్రవేశపెట్టాలని కోరారు. పేదరికం నిరుద్యోగ్యం తీవ్ర సమస్యగా దేశ ప్రజలను పట్టిపీడిస్తున్నాయి ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు రమేష్, నరసింహ, రామకృష్ణ, వెంకటయ్య, శ్రీశైలం, గుడ్ సాబ్, గట్టన్న, కొండన్న తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు సర్వంసిద్ధం

పెబ్బేరు : పెబ్బేరు పురపాలక కేంద్రం లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు సర్వం సిద్ధం చేసినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి తెలిపారు. శనివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మార్కెటింగ్ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి సహకారంతో మున్సిపల్ పాలకవర్గం సమక్షంలో ఉమ్మడి జిల్లాలోనే ఎక్కడ లేని విధంగా అత్యంత సుందరంగా నిర్మితమైనటువంటి అంబేద్కర్ పార్క్ అంబేద్కర్ విగ్రహం ప్రతిష్టాపన సర్వం సిద్ధమైందని తెలిపారు. పెబ్బేరు పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్ పార్కు పనులను పరిశీలించి విగ్రహ ప్రతిష్టాపన మహెూత్స వానికి అన్ని రకాలుగా సిద్ధంగా ఉండాలని మున్సిపల్ అధికారులకు మరియు కార్మికులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్-చైర్మన్ కర్రెస్వామి, రమేష్ నాయుడు,మండల అంబేద్కర్ యువజన సంఘాల కన్వీనర్ శివశంకర్,గోనెల సురేష్,రవి పాల్గొన్నారు.

## పిడుగు పడి మృతి చెందిన రైతులను ఆదుకోవాలి

కొత్తకోట : ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో గత రెండు రోజుల నుండి ఉరుములు మెరుపులతో పిడుగు పడి మృతి చెందిన రైతులకు ఒక్కొక్క కుటుంబానికి 20 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించాలని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ పెబ్బేరు మండల పరిధిలోని పెంచికలపాడులో వనపర్తి మండలం చిట్యాల కు చెందిన గొల్ల లక్ష్మి, పానగల్ మండలం చీకే పల్లి గ్రామంలో పొలం వద్ద ముంత సహదేవుడు మృతి చెందాడని తెలిపారు. బిజినపల్లి మండలంలో లింగసాని పల్లె గ్రామానికి చెందిన మేకల బాలకృష్ణ మేకలను కాయడానికి వెళ్లి పిడుగు పడి మరణించాడని, గట్టు మండలం ఆరగిద్ద గ్రామంలో చాకలి జమ్మన్న పొలంలో పొగాకు చేనుకు వెళ్లి మృతువాదపడ్డాడని గుర్తు చేశారు. ఉమ్మడి జిల్లాలో ఈ పిడుగుల ద్వారా నలుగురు మృతి చెందారని పిడుగుపాటు మరణాలతో వ్యవసాయ పొలంలోనే రైతులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిడుగు పడి మరణించిన రైతుల కుటుంబాలకు ఇచ్చే సహాయం ఆరు లక్షల నుండి 20 లక్షలకు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కి స్పీడ్ పోస్ట్ ద్వారా వినతి పత్రం పంపిస్తున్నట్లు తెలిపారు.

## ఆర్థిక సాయం అందజేత

వనపర్తి : వనపర్తి జిల్లాలోని పిడుగుపాటు గురై మృతి చెందిన చిట్యాల గ్రామానికి చెందిన గొర్రెల కాపరి వంగూరు లక్ష్మి కుటుంబానికి జిల్లా గొర్రెల పెంపకదారుల సహకార సంఘం అధ్యక్షుడు పెండెం కురుమూర్తి యాదవ్. జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు. వనపర్తి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్. జిల్లా గొర్రెల సహకార సంఘం ఉపాధ్యక్షుడు చంద్రయ్య యాదవ్. ఆధ్వర్యంలో పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. శనివారం చిట్యాల గ్రామంలోని మృతురాలి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇచ్చారు. వారి వెంట గ్రామ సర్పంచ్ భాను ప్రకాష్ గ్రామ యాదవ సంఘం అధ్యక్షులు బాలిశ్వర్. డైరెక్టర్లు ముంత తిరుమల్. అప్పయపల్లి మాజీ సర్పంచ్ విష్ణు యాదవ్. రిటైర్డ్ ఎస్ ఐ ప్రకాష్ యాదవ్ కరుణాకర్ ఉప సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధువు ద్వారా కారు అందజేత.,

ఆత్మకూరు : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దళిత బంధు పథకంలో భాగంగా అమరచింత మండలం కిష్టం పల్లి గ్రామానికి చెందిన వెంకట మ్మ గారికి దళిత బంధు పథకంలో భాగంగా కారు మంజూరైనది. కారును స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి తన స్వగృహం మక్తల్ నందు లబ్దిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కిష్టంపల్లి గ్రామ సర్పంచ్ చెన్నమ్మ కురుమన్న, రాజు, సుధాకర్ అనిల్ గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగల సంగ్రామ పాదయాత్ర

వనపర్తి రూరల్ : ఎస్సీ వర్గీకరణ కోసం ఇప్పుడు జరుగుతున్నటువంటి పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఉమ్మడి మహబు బ్ నగర్ జిల్లా ఇంచార్జ్ ఎర్రమోని యాదగిరి మాదిగ ఆధ్వర్యంలో ఈ సంగ్రామ పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ రాజనగరం రాజేష్ మాదిగ తెలిపారు. ఈ సందర్భంగా ఎర్ర మోని యాదగిరి వనపర్తి లోమాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కొరకు ప్రస్తుతం జరుగుతున్నటువంటి పార్లమెంట్ సమావేశాల్లోని వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఈ పాదయాత్ర శనివారానికి 14 రోజులకు చేరుకుందని శనివారం అలంపూర్ చౌరస్తా నుండి పెబ్బేరు పీపనగండ్ల వనపర్తి మీదుగా కొత్తకోట అడ్డాకుల వరకు చేరుకుంటుందని ఈ పాదయాత్ర ద్వారా మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా మాదిగ మాదిగ ఉపకులాలను చైతన్యం చేస్తూ ఏబిసిడి వర్గీకరణ సాధించే దిశగా వర్గాలను సన్నద్ధం చేస్తూ యాత్ర కొనసాగుతుందని తెలిపారు. ఈ యాత్ర ఏప్రిల్ 3 వరకు జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొమ్ము చెన్నకేశవులు, మహబూబ్నగర్ జిల్లా కోకన్వీనర్ వినోద్, నారాయణపేట జిల్లా ఇంచార్జ్ నగేష్ ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆర్యల రమేష్ ,కలమూరి కురుమయ్య ,బత్తిని పరమేష్, ముల్కపల్లి పరశురాముడు, కొత్తకోట ఎమ్మార్పీఎస్ నాయకులు వినోద్, దేవరపల్లి కుర్మయ్య ,పల్లెపాగ ప్రశాంత్ ,దేవరాజు, అబేద్న డేవిడ్ మాసన్న, ,తదితరులు పాల్గొన్నారు.

## మామిడి రైతులను ఆదుకోవాలి



నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలో అలాగే పలు గ్రామాలల్లో గురువారం అర్ధరాత్రి అకాల వర్షం, ఈదురు గాలులు, వనగండ్ల వాన కురవడంతో మండలంలోని మామిడి రైతులు, లీజుకు తీసుకున్నా రైతులు లక్షల్లో నష్టపోయారని ఇట్టి రైతులకు ఎలాంటి స్కీములతో సంబంధం లేకుండా అనగా రైతు బంధుతో సంబంధం లేకుండా ఆదుకో వాలని స్థానిక సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దండు నరసింహాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారు మామిడి తోటలను రైతులతో కలిసి వెళ్లి పరిశీ లించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఏడాది మామిడి పూత అంతమాత్రంగానే ఉందని, దీనికి తోడు అకాల వర్షం, ఈదురుగాలు వనగండ్ల వాన, కురవడంతో మామిడి తోటల యజమానులకు మామిడి తోటలలో చెట్లు విరిగి పడడంతో అపార నష్టం జరిగిందని అలాగే లీజుకు తీసుకున్న వారికి మామిడికాయలు పనికిరాకుండా పోయాయని, అలాగే మామిడి చెట్లు వేర్లతో సహా నేలకు ఒరిగిపోయాయి అటు మామిడి తోట రైతులు లీజుకు తీసుకున్న రైతులు లక్షల సంఖ్యలో నష్టపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2014 నుంచి రైతుబంధువును సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి రైతు బంధువును ఇస్తున్నారే కానీ ఇన్పుట్ సబ్సిడీ, నష్ట పరిహారాలను ఇవ్వడంలేదని వారు ఆరోపించారు. అకాల వర్షాలకు గాని, వనగండ్ల వానగాని, నష్టపోయిన రైతులకు ఇవ్వడం లేదని వారు అన్నారు. మామిడికాయలు కాసేముందే విపత్తు ఏర్పడడం వల్ల మామిడి రైతులు కోలుకోలేని పరిస్థితిలో ఉన్నారని రైతుబంధ తో సంబంధం లేకుండా ఇన్పుట్ సబ్సిడీ, నష్టపరిహా రం ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హార్టికల్చర్ అధికారులతో సర్వే చేయించి మామిడి రైతులను ఆదుకోవాలని కోరారు. వీరితోపాటు ఉపసర్పంచ్ మశన్న, వార్డు సభ్యులు గడ్డికోపుల ఎల్లయ్య, మామిడి రైతులు ఉన్నారు.

## హుండీ ఆదాయం రూ. 11 లక్షల 62 వేలు

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

నాగర్ కర్నూల్ జిల్లా, అచ్చంపేట మండలం, రంగాపురం గ్రామంలోని ఉమామహేశ్వర దేవస్థానంలో శనివారం ఉమామహేశ్వర దేవస్థానం దేవాలయానికి వచ్చిన భక్తులు తమ మొక్కులు తీర్చుకోవడంకోసం భక్తులు తమకు తోచినంత హుండీలో వేసిన మొత్తం లెక్కింపు చేశారు. హుండీ ఆదాయం రూ.11లక్షల 62 వేల రూపాయలు ఆదాయం వచ్చినట్టు ఆలయ కమిటీ చైర్మన్ కందూరీ సుధాకర్ తెలియజేశారు. ఈ హుండీ లెక్కింపులో ఆలయ ఈవో శ్రీనివాసులు, దేవాదయ శాఖ పరిశీలకురాలు వెంకటేశ్వరి, అర్చకులు, సిబ్బంది రమకృష్ణ, సతీష్, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## 20న ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ- కందనూలు.

కే.శే నాగం దినకర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 20న జిల్లా కేంద్రంలోని ప్రజా నర్సింగ్ హోమ్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ట్రస్టు నిర్వాహకులు డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని నర్సింగ్ హోమ్‌లో నిర్వహించే వైద్యశిబిరంలో స్కానింగ్, మందలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. వైద్య పరీక్షలను ప్రసూతి స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ మీరానాగం జనరల్ ఫిజీషియన్ డాక్టర్ హేమాశిరీష, జనరల్ ల్యాపరో స్కోపిక్ సర్జన్ డాక్టర్ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపినీ చేయనున్నట్లు తెలిపారు. వివరాల కోసం 949 2044372, 8885083333 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## పశు మిత్రులను వర్కర్లుగా గుర్తించాలి

నవతెలంగాణ -కందనూలు

గత ఎనిమిది సంవత్సరాలుగా వెట్టిచాకిరి చేస్తున్నామని కనీస గుర్తింపు లేదని పసుమిత్రుల సమస్యలు పరిష్కరించాలని యూనియన్ జిల్లా అధ్యక్షురాలు చైతన్య డిమాండ్ చేశారు. శనివారం యూనియన్ ఆధ్వర్యంలో డీఆర్‌డీఏ కార్యాలయం ఎదుట ధర్నా చేసి డీఆర్డీఏ పీడీ నర్సింగరావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశు మిత్రులను వర్కర్లుగా గుర్తించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని యూనిఫామ్‌లు అందించాలని డిమాండ్ చేశారు. ప్రమాదబీమా సౌకర్యం, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. పశు వైద్యానికి సంబంధించిన కిట్లు, ఎలక్ట్రిక్ స్కూటీలు ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. ఎన్నో సంవత్సరాలపాటు గ్రామీణ ప్రాంతాలలో ఉచితసేవలు చేశామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మంజుల, కో-శాధికారి రాధా, శోభ, గీత, దీపిక, కృష్ణవేణి, యశోద, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎన్‌వీ ఫౌండేషన్ చైర్మన్

**కోడేరు:** మండల పరిధిలోని బావాయిపల్లి గ్రామానికి చెందిన ఇంజ మూరి బారేయ్య యాదవ్ ఆహ్వానం మేరకు తిగలపల్లిల్లో జరిగిన వారి కూతురు వివాహానికి మరియు బావాయిపల్లి గ్రామానికి చెందిన ఇంజమూరి పెద్దస్వామి ఆహ్వానం మేరకు వారి కుమారుడుశేఖర్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉడుత రామస్వామి యాద వ్, కౌన్సిలర్ రాముడు యాదవ్, ఇంజమురి కురుమయ్యయాదవ్, రవియాదవ్, నరేష్ యాదవ్, రాంబాబు యాదవ్, చిన్నస్వామి, రాముడు యాదవ్ పాల్గొన్నారు.

## నిరుద్యోగుల ఆత్మహత్యలు ప్రభుత్వ హత్యలే

- టీడీపీ మాజీ జిల్లా అధికార ప్రతినిధి రమేష్ కొప్పుల

**కందనూలు:** ఉద్యోగాలు రాక నిరుద్యోగులు ప్రాణాలు తీసుకుంటున్న పట్టించుకోని ప్రభు త్వం బీఆర్ఎస్ ప్రభుత్వం సిరిసిల్లకు చెందిన నవీన్ తనకు ప్రభుత్వ ఉద్యోగం రాదని మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ హత్య ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే అని మండిపడ్డారు. శనివారం టీడీపీ ఆధ్వర్యం లో సమావేశం ఏర్పాటు చేయగా మాజీ జిల్లా అధికార ప్రతినిధి రమేష్ కొప్పుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. పేపర్ లికేజీకి సంబంధించి బాధ్యత వహించి, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి నిరుద్యోగులకు న్యాయం చేయాలన్నారు. నవీన్ ఆత్మహత్య ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే అని అన్నారు. ఉద్యగాలు వస్తాయని గంపేడాశలు పెట్టుకుని విద్యార్థుల తల్లిదండ్రులు వారి ఆస్తులు తాకట్టు పెట్టి పొలాల అమ్ముకొని వారి పిల్లలకు కోచింగ్లి పిస్తుంటే కొందరు వ్యక్తులు పేపర్‌లీకేజీకి పాల్పడడం ఎంతవరకు న్యాయమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఇంటికో ఉద్యోగం అని మాయ మాటలు చెప్పి కేసీఆర్ కుటుంబం మాత్రమే రాజకీయ ఉద్యోగాలు అనుభవి స్తున్నారన్నారు. పేపర్ లీకేజీల వ్యవహారంలో బీఆర్ఎస్ మంత్రుల పాత్ర రాష్ట్ర ప్రభుత్వాం అసమర్థత వల్లనే పేపర్ లికేజ్ అయ్యిందని మండిపడ్డారు. మాజీ జిల్లా సహాయక కార్యదర్శి డి బాలకృష్ణ, మాజీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండీ జాఫర్, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు రాము, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్, నాగరాజు, శివ పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

**కల్వకుర్తి టౌన్:** మున్సిపాలిటీ పరిధిలోని 13, 22వ వార్డులలో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ సత్యం శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో సిసి రోడ్ల నిర్మాణం వేగవంతంగా కొనసాగుతుందని అన్నారు. కాంట్రాక్టర్ పనులను చేపట్టే విధంగా సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ జనార్ధన్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కబడ్డీ టోర్నమెంట్ జయప్రదం చేయాలి

**అలంపూర్:** ఉగాది పర్వదినం సందర్భంగా ఎండల పరిధిలోని బుక్కాపురంలో ఈ నెల 23నుండి 24 వరకు నిర్వహించనున్న జూనియర్ ఓపెన్ కబడ్డీ టోర్నమెంట్ ను జయప్రదం చేయాలని నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో కోరారు. క్రీడలో పాల్గొనదలచిన వారు 25 సంస్థలలోపు వయస్సు గలవారై ఉండాలని, క్రీడాకారులు ఆధార్ కార్డు వెంట తీసుకొచ్చుకోవాలని, క్రీడను మ్యాట్ పై నిర్వహించడం జరుగుతుందని, క్రీడలో పాల్గొనదలచిన క్రీడాకారుల టీం మొదటి రోజు ఉదయం 11 గంటలకు మైదానానికి చేరుకోవాలన్నారు. క్రీడలో పాల్గొనదల్చిన వారు 70130 50502, 9182181929 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

## చలో ఢిల్లీ గోడపత్రిక ఆవిష్కరణ



నవతెలంగాణ- కల్వకుర్తి

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను నిరసి స్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే మహా ధర్నా కార్యక్రమానికి సంబంధించి గోడపత్రికను శనివారం కల్వకుర్తి పట్టణంలో ప్రజాసంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు నష్టం చేకూర్చే విధానాలను అవళంబిస్తుందని అన్నారు. ధరలపెరుగుదలతో అన్నివర్గాల ప్రజలు ఆర్థికంగా చితికిపోయార న్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు బాల్‌రెడ్డి, ఆంజనే యులు, శ్రీనివాసులు, కుర్మయ్య యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# 'పది' పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించండి

- డీఈవో గోవిందరాజులు

నవతెలంగాణ -కందనూలు



ఏప్రిల్ 3 నుంచి ఏప్రిల్ 13 వరకు జరుగునున్న పదో తరగతి వార్షిక పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని డీఈవో డాక్టర్ గోవిందరా జులు సీఎస్, డిపార్ట్‌మెంట్ అధికారులను ఆదేశించారు. పరీక్షల ఏర్పాట్లపై చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులకు శనివారం పట్టణకేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నతపాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది జిల్లాలో అన్నియాజమాన్యాల పరిధిలో ని 295పాఠశాలల నుంచి 10,572మంది విద్యార్థులు, అందులో 5180మంది అబ్బాయిలు, 5392మంది అమ్మాయిలు టెన్త్ పరీక్షలు రాయనున్నారని చెప్పారు. వీరి కోసం 61 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. కేంద్రాల్లో విద్యార్థులకు తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ తదితర అన్ని వసతులు సమకూర్చాలన్నారు. శానిటేషన్ పనులను గ్రామీణ ప్రాంతంలో పట్టణాల్లో మున్సిపల్ సిబ్బందిచే శానిటేషన్ పనులు నిర్వహించాలని సూచించారు. పదోతరగతి పరీక్ష ప్రశ్నపత్రాలను నిర్దేశించిన సమయానికే తెరవాలని, ప్రశ్నపత్రాలను తెరిసే సందర్భంలో సీల్‌తీసేటప్పుడు తప్పనిసరిగా చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్మెంటల్ అధికారులు తప్పనిసరిగా హాజరై సీసీ కెమెరాల సమక్షంలోనే ఓపెన్ చేయాలని, కేంద్రాల్లో నిర్వహించే ప్రక్రియను వెబ్ క్యాస్టింగ్ ద్వారా కలెక్టర్ పరిశీలిస్తారని, అందుకు అధికారులు ఏలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రశ్నపత్రాల బహిర్గతం చేయడం చూచిరాతనకు ఆస్కారం లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఏదైనా సెంటర్లో అధికారులు ఉద్దేశపూర్వకంగా పొరపాటు చేస్తే యాక్ట్ 25/1997 ప్రకారం నాన్ బేలబుల్ కేసులతోపాటు ఉద్యోగాలు టెర్మినేట్ అవుతాయని ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని పరీక్షల్లో సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని ఆయన హెచ్చరించారు. సీ క్యాటగిరి పరీక్షకేంద్రాల అధికారులు పోలీస్‌స్టేషన్ నుంచి పరీక్షా కేంద్రాలకు ప్రశ్నపత్రాల తరలింపు సమయంలో అత్యంత జాగ్రత్తగా ప్రమాణాలను పాటించాలన్నారు. పరీక్ష జరుగు కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా, ఆరోగ్యపరమైన సమస్యలకు ఆరోగ్యశాఖ, విద్యార్థుల రవాణా సౌకర్యానికి ఆర్టీసీ, జిరాక్స్ సెంటర్ మూసివేత, శానిటేషన్ ప్రక్రియ, 144సెక్షన్ విధించి పోలీసు ఆయాశాఖలను కలెక్టర్ గత సమన్వయ సమావేశంలో ఆదేశించారని తెలిపారు. అంతకుముందు ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి పరీక్షల నిర్వహణకు కావాల్సిన బడ్జెట్, ప్రశ్నపత్రాలను ఏ పోలీస్‌స్టేషన్ నుంచి రిసీవింగ్ పరీక్షల అనంతరం పోస్ట్ ఆఫీస్‌లో జవాబు పత్రాల సమర్పణ, తదితరాంశాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్‌రావు, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ నాగరాజ్, సెక్షన్ వర్క్ వెంకట్, విశ్వనాథ్ అన్ని పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు తదితరులు ఉన్నారు.

## ఐకెపీ, వీవోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- ఐకెపీ, వీవో ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజ్ కుమార్

నవ తెలంగాణ- కందనూలు




ఐకేపీ, వీవోఏలకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజకుమార్ అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఐకెపి, వీవోఏల సంఘం రాష్ట్ర కమిటీ మేరకు 72 గంటల టోకెన్ సమ్మెలో భాగంగా జిల్లా కేంద్రంలోని మూడవరోజు గాంధీ పార్కులో సభనిర్వహించి అనంతరం ర్యాలీగా కలెక్టర్ కార్యాలయం చేరుకొని డీఆర్‌డీఏ పీడీ నరసింగరావుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఐకెపీ, వీవోఏలను ఉద్యోగ భద్రత కనీస కల్పించాలని, వేతనం రూ. 26వేల రూపాయలు ఇవ్వాలని, పది లక్షల సాధారణ బీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఆన్లైన్ పనులు రద్దు చేయాలని ప్రభుత్వం నుంచి ఐడి కార్డులు ఇవ్వాలని యూనిఫామ్ ఇవ్వాలన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ఐదు లక్షల బీమ సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రతి గ్రామ కమిటీకి పక్కా భవనం నిర్మించాలన్నారు. ప్రతి వీవోఏలకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు, జిల్లా కో-శాధికారి కొంపల్లి అశోక్, ఐకేపీ, వీవోఎలా సంఘం జిల్లా అధ్యక్షురాలు సుమలత, ఉపాధ్యక్షురాలు సుమతి, రామస్వామి, నారాయణ, సత్యనారాయణ, చెన్నమ్మ మురళి, సరస్వతి, చంద్రశేఖర్, సుల్తాన్‌బాషా, చంద్రశేఖర్, అనిత, సునీత, కవిత, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బంధనలకు విరుద్ధంగా హుండీ లెక్కింపు

- దర్శనానికి వచ్చిన చిన్న పిల్లలచే లెక్కింపు
- జిల్లా దేవదాయశాఖ డివిజన్ పర్యవేక్షకురాలు వెంకటేశ్వరమ్మ

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్



మండలంలోని రంగాపూర్ పంచాయతీ పరిధిలో ఉమామహేశ్వర క్షేత్రం హుండీ లెక్కింపు అపహాస్యం పాలయింది. శనివారం ఉమామహే శ్వరక్షేత్రంలో ఆలయ ఈవో శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో, కర్నూలు జిల్లా డివిజన్ శాఖ పర్యవేక్షకురాలు వెంక టేశ్వరమ్మ సాక్షిగా హుండీ లెక్కింపు చేపట్టా రు. నిబంధనల ప్రకారం హుండీ లెక్కింపు చేయాల్సి ఉండగా ఈవో శ్రీని వాసరావు, డివిజన్ పర్యవేక్షకురాలు వెంకటమ్మ అట్టి నిబంధనలను గాలికి వదిలేశారు. ఈ హుండీ లెక్కింపులో దేవదాయ శాఖ అధి కారులు, బ్యాంకు అధికారులు, పోలీస్లు, ప్రజాప్రతినిధులందరూ పాల్గొనాల్సి ఉంది. కానీ బ్యాంకు సిబ్బంది ఎవరూ హాజరు కాలేదు. అలాగే ఉమామహేశ్వర క్షేత్రానికి దైవదర్శనానికి వచ్చిన భక్తులు కొందరు హుండీ లెక్కింపు భాగస్వాములైయ్యారు. వారితోపాటు చిన్న పిల్లలు సైతం లెక్కింపులో పాల్గొన్నారు.

# నియోజకవర్గ పాత్రికేయుల ఇంటి స్థలాల ఏర్పాటుకు కృషి

- ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్



నాగర్ కర్నూల్ జిల్లా, అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలో అన్ని మండలాలలో పనిచేస్తున్న పాత్రికేయుల సమస్యల పరిష్కారంకోసం పూర్తిస్థాయిలో సహ కారం అందిస్తానని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు హామీ ఇచ్చారు. శనివారం అచ్చంపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు చందునా యక్ అధ్యక్షతన పట్టణంలో నియోజకవర్గం సమావేశం నిర్వహించి అందరి అభిప్రాయాలు తీసుకుని అనంతరం ఆయన మాట్లాడుతూ.. రెండురోజుల్లో రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వస్థలాల వివరాలు సేకరించి ఎక్కడ అవకా శముంటే అక్కడ అందరికీ అనుకూలంగా ఉండేవిధంగా త్వరితగతిన ఇండ్లస్థలాలు ఇప్పించడానికి తన శక్తివంచన లేకుండా కృషిచేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నియోజ కవర్గంలోని జర్నలిస్టులకు ఇళ్లస్థ లాలు ఇప్పిం చడానికి ప్రత్యేక చొరవతీసుకుంటున్న ఎమ్మెల్యేకు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు చందునాయక్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రస్తుతం ఎమ్మెల్యే, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మనోహర్‌ను, సీనియర్ పాత్రికేయులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ప్రకాష్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయ కులు అబ్దుల్లా, జిల్లా గౌరవ అధ్యక్షుడు శ్రీనివాసులు, భాస్కర్, జాతీయ కార్యవర్గ సభ్యులు రహుప్, బాలకృష్ణ అన్ని మండలాల పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# 14 మండలాలకు చేరిన ఏకరూప దుస్తుల వస్త్రం

- నూతన డిజైన్లలో స్కూల్ యూనిఫాం
- పాఠశాలల పునః ప్రారంభం రోజే దుస్తుల పంపిణీ

నవతెలంగాణ- కందనూలు



2023- 24 విద్యా సంవత్సరం జూన్‌లో పాఠశాలలు పునఃప్రారంభంరోజు జిల్లాలోని 899 పాఠశాలల్లో 1-12వ తరగతి వరకు చదువుతున్నా 72,224 మంది విద్యార్థులకు నూతన డిజైన్లు అందించే రెండు జతల ఏకరూప దుస్తుల వస్త్రం టెస్కో నుంచి గురువారం జిల్లాలోని 14మండలాల మండల విద్యాధికారి కార్యాలయాలకు ఏకరూపదుస్తుల గుడ్డ చేరుకుంది. విద్యాశాఖ రానున్న 2023-24 విద్యా సంవత్సరంలో ప్రతివిద్యార్థికి పాఠశాలల పునఃప్రారంభం రోజునే విద్యార్థులు కార్పొరేట్ స్థాయి పాఠశాలల డిజైన్తో యూనిఫామ్‌తో విద్యార్థులు హాజరయ్యేలా చర్యలను ప్రారంభించారు. నూతన విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కొత్త రూపాన్ని సంతరించుకోనున్నారు.

**అబ్బాయిలు, అమ్మాయిల దుస్తుల-కోడ్ రంగు ఒకే విధంగా ఉంటుంది.**

ఎరుపు మరియు బూడిద రంగులో చెక్ షర్ట్, మెరూన్-రంగు సూటింగ్ ప్రభుత్వ మరియు స్థానిక సంస్థల పాఠశాలల విద్యార్థులు కొత్త కార్పొరేట్ తరహా రూపాన్ని పొందనున్నారు. అబ్బాయిలు, అమ్మాయిల దుస్తుల రంగుల్లో ఓకే కలర్ అయినప్పటికీ, ఫ్యాషన్ డిజైనర్లు సిఫార్సు చేసిన విధంగా డిజైన్ మరియు నమూనా మార్పులు చేయబడ్డాయి. 1-3వ తరగతుల బాలికలకోసం కుడివైపున పాకెట్‌తో కూడిన ఫ్రాక్, సూటింగ్ క్లాత్‌తో కుట్టిన బెల్ట్ రింగులు రూపొందించబడ్డాయి. స్లీవ్‌లపై సూటింగ్-రంగు పట్టీలతో ముద్రించిన ఎరుపు, బూడిద రంగు చెక్కులను చొక్కాకోసం నిర్ణయించారు. సవరించిన యూనిఫాం ప్యాటన్ ప్రకారం, 1- 5వ తరగతుల బాలికలు స్కర్ట్ మరియు రెండు పాకెట్స్‌తోపాటు దానిపై పట్టీలతో కూడిన షర్టును ధరిస్తారు. సూటింగ్ కలర్‌లో భుజం మరియు చేతి లూప్‌లు షర్టింగ్‌లో భాగం. అదేవిధంగా, 6-12వ తరగతుల బాలికలకు పంజాబీ-శైలి దుస్తులు (ఎరుపు బూడిదరంగు చెక్కులు ముద్రించబడ్డాయి). 1-12వ తరగతుల అబ్బాయిల షర్టింగ్‌పై భుజం లూప్‌ల తోపాటు రెండు పాకెట్స్‌తోపాటు పట్టి ఉంటుంది. 1- 7వ తరగతుల అబ్బాయిలకు లఘు చిత్రాలు సూచించబడినప్పటి నిక్కర్ షర్టు, 8-12వ తరగతుల అబ్బాయిలకు ప్యాంటు ఇవ్వబడుతుంది. నాగర్‌కర్నూల్ జిల్లాలోని 20 మండలాల వ్యాప్తంగా 825ప్రభుత్వ స్థానిక సంస్థల పాఠశాలలు, 20 కేజీబీవీలు, 2 మోడల్ స్కూల్, ఒక యుఆర్ఎస్, 11ఎయిడెడ్, 40గిరిజన ప్రాథమిక పాఠశాలలు మొత్తం 899పాఠశాలల్లో 1-12వ తరగతి వరకు చదువుతున్న 72,224 మంది విద్యార్థులు ఉన్నారు. అందులో 35,995 మంది బాలురు, 36,229 మంది బాలికలు చదువుతున్నారు.

### తొలిరోజే స్కూల్ యూనిఫామ్ అందజేస్తాం



పాఠశాలల పునః ప్రారంభం రోజే విద్యార్థులకు నూతన యూనిఫామ్లను అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన డిజైన్ల ఆధారంగా స్థానిక టైలర్లు, మహిళా సంఘాల టైలర్లకు తరగతుల వారీగా వి వరించి సరైన కొలతల ఆధారంగా యూనిఫామ్ లు కుట్టేలా చర్యలు తీసు కుంటాం. కలెక్టర్ ఆమోదంతో యూనిఫాములు కుట్టేందుకు అందజేస్తాం.

- డీఈవో గోవిందరాజులు

## నష్టపోయిన రైతులను ఆదుకుంటాం : ఎమ్మెల్యే



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

అకాల వర్షానికి ఈదుర గాలులకు వనగండ్ల వానకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని రైతులు ఏలాంటి బెంగ పెట్టుకోవద్దని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి రైతులకు భరోసాని ఇచ్చారు. శనివారం మండల కేంద్రంలోని ఆమ్లెట్, బాచారంలో అకాల వర్షాల వల్ల దెబ్బ తిన్న పంటలను ఆయన పరిశీలించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురువారం అర్ధరాత్రి అకాల వర్షం, వనగండ్ల వాన, ఈదురుగాళ్లవల్ల మామిడితోటలు, వరిపంటలు, కూరగాయల పంటల రైతులు భారీగా నష్టపోయారని వారిని ప్రభుత్వపరంగా నష్టపరిహారం చెల్లించి ఆదుకుంటామని ఆయన రైతులకు భరోసానిచ్చారు. బాచారంలోని వెంకటస్వామి వరి చేనును పరిశీలించారు,భారీ వడగండ్ల వాన వల్ల వడ్లు మొత్తం రాలిపో యాయని రైతు వెంకటస్వామి ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అలాగే బాలచంద్రయ్య, మల్లయ్య, కూర శివమామిడి తోటలను ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పరిశీలించా రు. దాదాపు 400 ఎకరాల పంట నష్టానికి గురి అయిందని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. పంటనష్టానికి తగిన నష్ట పరిహారం ఇవ్వడానికి అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఆయనతోపాటు మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్‌నాయక్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పి నాగరాజు, కొత్తపేట సింగిల్ విండో అధ్యక్షుడు కట్ట రాజేందర్ గౌడ్, మాజీ సర్పంచ్ జక్కుల నరసింహ, తగిలి బాలస్వామి, తగిలి వెంకటస్వామి, సోమిశెట్టి రాజశేఖర్, సత్యనారాయణ, రైతులు ఉన్నారు.

## సైబర్ క్రైమ్స్ పై అవగాహన



నవ తెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని కొట్ర గ్రామంలోని శనివారం ప్రాథమిక పాఠశాలలో జడ్పి పాఠశాలలో పోలీస్ సిబ్బంది సైబర్ క్రైమ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించా రు. పాఠశాల వయస్సులో విద్యార్థులు అవసరమైన మేర ఉపయోగించాలని సూచిం చారు. ప్రజలు సామాజిక మధ్యమాలను అవసరమైన మేరకు ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ఉపాధ్యాయులు విజయకుమార్, ఏఎస్ఐ శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది నవీన్, గోపి, రవీందర్, పాఠశాల సిబ్బంది అరుణ, బాలోజీ, కిరణ్, సీఆర్పీ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఖాతాదారులకు లోక్ అదాలత్ ఒక ప్రయోజనం

- ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి సబిత




నవతెలంగాణ- కందనూలు

లోక్ అదాలత్, వివాదాల పరిష్కారానికి ముందస్తు ప్రయత్నాలు చేస్తుందని, ఖాతాదారులతో 118 మంది ఖాతాదారులకు విముక్తి కల్పించడంతోపాటు, బ్యాంకులకు 16,97,837 రూపాయలను రుణాలు అందించిన బ్యాంకులకు మేలు చేశాయని ప్రధాన సీనియర్ న్యాయమూర్తి, కార్యదర్శి జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సబిత అన్నారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కోర్టు ఆవరణలో డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో బ్యాంక్ కేసుల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన లోక్ అదాలత్ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వివాదాలను పరిష్కరించడానికి ప్రత్యామ్నాయ వివాద పరిష్కారం ఉత్తమమైనదని, లోక్ అదాలత్, మధ్య వర్తిత్వం మరియు రాజీ కూడా ఉన్నాయన్నారు. జిల్లాలోని కల్వకుర్తి, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, అచ్చంపేటలో నేడు చర్చలు, పరస్పర అంగీకారంతో కేసులు పరిష్కరించుకోవడంతో ఎవరూ గెలవరు, ఓడిపోరని ఆమె అన్నారు. రుణం మంజూరైన తర్వాత కస్టమర్ క్రెడిట్‌కు జోడించబడే ప్రాసెస్ ఫీజు, వడ్డీవివాదాలను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవడం వినియోగదారులకు మేలు చేస్తుందని, తద్వారా వారు ఎక్కువ వడ్డీ చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. వ్యాజ్యానికి ముందు దశలోనే వివాదాలను పరిష్కరించుకోవాలని, రుణదారులు తమ మొండిబకాయిలను బ్యాంక్‌కు ఇరుపక్షాల అంగీకారంతో జిల్లా వ్యాప్తంగా ఏకకాల చెల్లింపులతో (వన్ టైంసెటిల్మెంట్) ద్వారా 118 మందిని రుణ విముక్తిదారులుగా చేసి, బ్యాంకుల మొండి బకాయిలు 16,97,837 రూపాయలను బ్యాంకులకు చెల్లించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్ర మంలో అదాలత్ సభ్యుడు బి రామచందర్, యూనియన్ బ్యాంకు మేనేజర్లు నాగలక్ష్మి, సందీప్, అరుణ్ కుమార్, న్యాయవాదులు కోర్టు సిబ్బంది కేశవరెడ్డి, దేవిక తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను ప్రతిరోజూ పాఠశాలకు పంపాలి

**పెద్దకొత్తపల్లి :** ప్రతి పాఠశాలకు తల్లిదండ్రులు ప్రతిరోజు తమ పిల్లలను పంపించాలని అప్పుడే ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు విని అర్థం చేసుకొని ఉత్తీర్ణత శాతం పెంచేందుకు అవకాశం ఉంటుందని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పరపటి వెంకటయ్య అన్నారు. మండల పరిధిలోని పెద్దకారపాముల గ్రామంలోని ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల అటెండెన్స్ రోజు ఉపాధ్యాయులు బోధించే విషయాలను ఇతరత్రా విషయాలను తల్లిదండ్రులను అడిగి తెలుసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. తల్లిదండ్రుల మధ్య ఉపాధ్యాయుల మధ్య ససంబంధాలు ఉండాలని తల్లిదండ్రులు తమ పిల్లలు బడికి వస్తున్నారా లేదా అని చక్కగా చదువుతున్నారా క్రమశిక్షణ ఉన్నారా లేదా అని ఉపాధ్యాయులు అడిగి తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి గోవిందరాజులు, మండల విద్యాధికారి చంద్రుడు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీరోడ్డు పనులకు భూమిపూజ

**వెల్దండ:** మండల కేంద్రంలోని 3 వ వార్డులో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారం తో రూ. 5లక్షలతో సీసీ రోడ్డు పనులకు గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాన్ని అన్ని విధాలు అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ వింగ్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి, గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు చందు, నాయకులు శంకర్, లింగం, రఘు గౌడ్, రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## గ్లాకోమ నివారణపై అవగాహన

- మండల వైద్య అధికారి డాక్టర్ దీపిక




**తెలకపల్లి:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం కంటి సమస్యల వల్ల చిన్నపిల్లల్లో వచ్చే గ్లాకోమా వ్యాధి నివారణ పై ఎల్వీ ప్రసాద్ కంటి వైద్య కేంద్రం, అనుబంధ సంస్థ కూచుకుల్ల రామచంద్రారెడ్డి నేత్ర వైద్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ దీపిక తెలిపారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ..ఈ వ్యాధి గాయాల వల్ల, స్టీరా యిడ్స్ ఎక్కువగా తీసుకోవడంతో వస్తుందన్నారు. విద్యార్థులు అప్రమత్తంగా ఉండి ఈ వ్యాధి బారిన పడకుండాఉండాలని సూచించారు. అనంతరం మండల ప్రవీ దులగుండా గ్లాకో మా నివారణ ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి దీపికతో పాటువైద్య సిబ్బంది హెచ్ఎంటి బాలస్వామి, దేవేందర్‌రావు, రాజు, ఆంజనే యులు, వెంకటయ్య, ఉపాధ్యాయులు ప్రభాకర్, ఆనంద్ పాల్గొన్నారు.

## పిల్లలను అంగన్వాడీ సెంటర్లకు పంపించాలి



**ఊట్కూర్:** అంగన్వాడీ సెంటర్లకు పంపించాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ గీతా అన్నారు. శనివారం మండల పరిధిలోని ఎడవెల్లి అంగన్వాడీలో ప్రీ స్కూల్ మేళా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సూపర్‌వైజర్ గీత హాజరై మాట్లాడుతూ.. అంగన్వాడీలో రెండున్నర సంవత్సరాల ఉన్న పిల్లలను పంపించడంతో వాళ్లకు పౌష్టికఆహారం అందించడంతోపాటు, శారీరకంగా ఉల్లాసంగా ఉంటారన్నారు. ముఖ్యంగా ఆంగ్ల మాధ్యమంలో ఆంగ్ల అక్షరాలు, సృజనాత్మక విద్యతో అభివృద్ధి చెందేవిధంగా అంగన్వాడీ టీచర్లు కృషిచేస్తారని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. వేషాధారణ తో చిన్నారులు ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధా నోపాధ్యాయుడు పెరోజ్‌ఖాన్ మాట్లాడుతూ.. విద్యార్థులను అంగన్వాడీ స్కూల్లో పంపించడంతో విద్యార్థులకు పౌష్టికఆహారంతోపాటు, చదవడం లో బట్టీ కాకుండా, సృజనాత్మక విద్యతో మానసికంగా శారీరకంగా బలంగా తయారవుతారన్నారు. తదుపరి పాఠశాలలో చేరే సమయానికి విద్యలో మె రుగైన ఫలితాలను సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శిరీష, పం చాయతీ సెక్రెటరీ శ్రీపత్, ఉపాధ్యాయులు అనిత, మంజుల నరసమ్మ అంగ న్వాడీ టీచర్లు చంద్రకళ, అన్నపూర్ణ, భాగ్యమ్మ, గ్రామ పెద్దలు, గ్రామ యువ కులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాలల సంరక్షణపై అవగాహన



**మల్దకల్:** మండలం కొత్తపల్లి, చేనుగోనిపల్లి గ్రామాల్లో ఉన్నత పాఠశాలలో మహిళ శిశు సంక్షేమ శాఖ వారి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యం లో బాలల సంరక్షణ గు రించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి సురేష్ హాజరై ప్రసంగించారు. బాల్యం పిల్ల ల హక్కు అని వారు అందరూ కూడా స్వేచ్ఛా వాతావరణంలో పెరగాలని తెలిపారు. చిన్నవయస్సు నుంచి లక్ష్యం పెట్టుకొని చదవాలని సూచించారు. ఆడపిల్లలపై సోదరా భావంతో ఉండాలని తెలిపారు. అదేవిధంగా చిన్న వయస్సులోనే పెళ్లిళ్లు చేయడం చట్ట రీత్యా నేరం అని చెప్పారు. బాల్యవివాహం చేస్తున్నట్లు తెలిస్తే గ్రా మంలో ఉండే బాలల పరిరక్షణ కమిటీకి లేదా డయల్ 100 లేదా 1098 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. స్కూల్ హెడ్ మాస్టర్ ఉమాదేవి, పాఠశాల ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్ పాల్గొన్నారు.

## మండల మత్స్యకార సంఘం నూతన కమిటీ ఎన్నిక

**ఊట్కూర్:** మండల పరిధిలోని బిజ్వర్‌లో మండల మత్స్యకార సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా పొర్ల నరసింహులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షుడిగా పొర్ల నరసింహ, ఉపాధ్యక్షుడిగా గున్నపొల్ల నరసింహ, కార్యదర్శిగా కుక్కల వెంకటప్ప, నూతన సభ్యులుగా తిరుమలేష్, ధర్మీది చంద్రప్ప, ఎల్ గోవిందు, గుడిసె రాజప్ప సభ్యులుగా ఎన్నికైయ్యారు.

## మురుగుతో ఇబ్బందులు

**ధరూర్:** జిల్లా కేంద్రంలోని వెన్నెల హాస్పటల్ దగ్గర పెద్ద గుంత పడింది. ఆ గుంతలోకి బిల్డింగ్ పైనుంచి మురికి నీరు చేరి హాస్పటల్‌కి వచ్చే రోగులకు, అటుగా వెళ్లే వాహన దారులకు చాలా ఇబ్బందికరంగా మారింది. గుంతలో నీళ్లు ఉండడంతో అటుగా వెళ్లే ప్రయాణికులు చాలా సార్లు కింద పడడం జరిగింది. వార్డు కౌన్సిలర్‌కి, మున్సిపాలిటీ జవాన్‌కు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదంటూ ఆ వార్డు ప్రజలు, హాస్పటల్ కి వచ్చిపోయే రోగులు తెలిపారు. మున్సిపాలిటీ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వాహనదారులు వార్డు ప్రజలు హాస్పిటల్కు వచ్చే రోగులు సోషల్ మీడి యా ద్వారా తమ ఆవేదనను తెలిపారు.

## తపాలా శాఖ ద్వారా భద్రాద్రి తలంబ్రాలు

**ఊట్కూర్:** భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం కోసం తపాలా శాఖ ద్వారా తలంబ్రాలు నేరుగా ఇం టికి అందిస్తామని తపాలాశాఖ పేట సహాయ పర్యవేక్షకులు రవికుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29న సాయత్రం 5గంటల వరకు బుక్‌చేసుకున్న వారికి, మం త్రాలయ అర్చన చేసిన కల్యాణ తలం బ్రాలుకోసం రూ 450, ముత్యాల తలంబ్రాలుకోసం 150 రూ పా యలు చెల్లించిన వారికి పడి గ్రాముల కళ్యాణ తలంబ్రాలు, రెం డు ము త్యా లు, కలకంద ప్రసాదం, అక్షింతలు, పసుపు, కుంకుమ అందిస్తా మన్నారు. ఆసక్తి గల భక్తులు సమీపంలోని తపాలా కార్యాలయం లేదా పోస్ట్‌మాన్‌కు నగదు అందిచవచ్చున్నారు.

## నేడు ఆత్మీయ సమ్మేళనం

**గట్టు :** మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన సమావేశం ఆదివారం ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు మండల ఎంపీపీ విజ యకుమార్ శనివారం ఒక ప్రకటన తెలిపారు. ఆత్మీయ సమ్మేళ సమావేశం కి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ జిల్లా ఇం చార్జ్ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు విచ్చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి అన్ని స్థాయిల చైర్మన్లు, ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచులు, ఎంపీటీసీలు, సింగిల్ విండో, వ్యవసాయ మార్కెట్ యార్డ్ రైతుబంధు, ఆలయ కమిటీ డైరెక్టర్స్, మండల పార్టీ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు, మహిళా అధ్యక్షురా లు, కార్యవర్గ సభ్యులు, నాయకురాలు సకాలంలో పాల్గొని కోరారు.

## అపరిశుభ్రంగా మారిన పాఠశాల

**ఉండవల్లి:** తెలంగాణ ప్రభుత్వం విద్యాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధవ హించిన నేటికీ చిన్నచిన్న సమస్యలు పరిష్కరించడంలో అధికారులు పూ ర్తిగా విఫల మయ్యారని విమర్శలు ఉన్నాయి. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాల ఆవరణలో గురువారం కురిసిన వర్షానికి నీళ్లు నిల్వచేరి మడు గులా తలపిస్తుంది. పాఠశాల ఆవరణ అంత అపరిశుభ్రంగా మారి రాకపో కలకు త్రీవ సమస్యగా ఏర్పడింది. ఇప్పటికైనా సంబంధిత అధి కారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.



## జగ్జీవన్ రాం విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

నవతెలంగాణ -నర్వ

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేయ నున్న బాబు జగ్జీవన్ రాం ఏర్పాటు కోసం శనివారం భూమి పూజ నిర్వహిం చా రు. సర్పంచ్ సంధ్య ఆంజనేయులు, వైస్ ఎంపీపీ వీణావతి శంకర్ పూజలు నిర్వ హించి పనులు ప్రారంభించారు. మహానుభావుల విగ్రహాలను ఏర్పాటు చేసు కొని స్మరించుకోవడం ఎంతో భాగ్యమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎం పీపీ జయరాముల శెట్టి , జెడ్పీటీసీ జ్యోతికిరణ్ ప్రకాష్ రెడ్డి, వైస్ ఎంపీపీ వీణా వతిశంకర్, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు దండు అయ్యప్ప, కాం గ్రెస్ మండల అధ్యక్షుడు చెన్నప్పసాగర్, పోలీస్ చంద్రశేఖర్‌రెడ్డి, టీఆర్ఎస్ నా య కులు మాజీసర్పంచ్ డాక్టర్ వెంకటేశ్వరరావు, హనుమంత్ రెడ్డి, కమిటీ సభ్యులు శరణప్ప, ఎం వెంకటయ్య, వార్డ్ నెంబర్ నర్సింహులు, గుడిసె శ్రీనివాసులు, కాట్రేపల్లి వెంకటయ్య, డాక్టర్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష



నవతెలంగాణ- నారాయణపేట టౌన్

పేట జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రహదారి, రాష్ట్ర రహదారి, మున్సిపాలిటీల లో రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని పేట కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశం మందిరంలో శనివారం రోడ్డు భద్రత సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు లైన్ డిపార్ట్మెంటులతో జిల్లాస్థాయి రోడ్డు భద్రత సమన్వయ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో ఎస్పీతోపాటు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జాతీయ రహదా రుల కార్యనిర్వాక ఇంజనీరు రోడ్లు భవనాల శాఖ, కార్యనిర్వాక ఇంజనీరు పంచా యతీరాజ్ ఆర్టీవో, ఆర్టీసీ డీఎం, మున్సిపల్ కమిషనర్లు మెంబర్ సెక్రెటరీలు సభ్య లుగా ఉంటారని అన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించేం దుకు ఆయా లైన్ డిపార్ట్మెంట్లు తమ వంతుబాధ్యతలు నిర్వర్తించి చేపట్టిన పనుల నివేదికను ఎప్పటి కప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. 2014 నుండి 2022 వరకు నారాయ ణపేట జిల్లాలో రోడ్డు ప్రమాదాలతో 650మంది ప్రాణాలు కోల్పోయారని 1205 మంది గాయాలపాలు అయినారని సంవత్సరంలో 28 మంది రోడ్డు ప్రమాదంలో మరణించగా 30 మంది గాయ పడినట్లు గణాంకాలు తెలియ జేశారు. రోడ్లపై ఉన్న గుంతలను తక్షణమే పూడ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మున్సిపాలిలో ఉన్న రోడ్లపై ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభా లను తొలగించడం ఆటో స్టాండ్లు బస్ బె ఏర్పాటు చేయడం వంటివి త్వరగా చేప ట్టాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆయా శాఖల అధికారులు మాట్లాడారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్‌రామ్‌మోహన్ రావు, ఆర్అండ్‌బీ ఈఈ కెవిఎస్ స్వామి, డీఈ రాములు, డీఎస్పీ సత్యనా రాయణ, ఈ ఈ పీఆర్ నరేందర్, మున్సిపల్ కమిషనర్లు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, ఆర్టీసీ డీఎం పాల్గొన్నారు.

# వీవోఏలకు రూ. 26 వేలు వేతనమివ్వాలి




నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

వీవోఏలకు కనీస వేతనం నెలకు రూ. 26 వేల రూపాయలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా నాయకులు జి.వెంకట్రామరెడ్డి డిమాండ్ చేశారు. మహిళా సంఘా ల నిర్వహణకు సహకరిస్తున్న వీవోఏలకు ఉద్యోగభద్రత కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా మూడురోజుల నుంచి చేస్తున్న టోకెన్ సమ్మెలో భాగంగా జిల్లాకేంద్రంలోని మున్సిపల్ పార్కు ముందర శనివారం ముగింపు సమ్మెశిబిరానికి హాజరై మాట్లాడుతూ.. ప్రస్తుతం వీవోఏలకు రు.3900 నెల జీతం ఇస్తున్న అది ఏమాత్రం సరైనది కాదని కుటుంబ పోషణ ఇలా కొనసాగించాలని ఆవేదన వ్యక్తంచేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇలాగే మొండివైఖరి వ్యవహరిస్తే రాబోవు రోజులలో వీవోఏలు నిరంతర సమ్మెకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమ్మె శిబిరంలో వివో ఎలా జిల్లా సంఘం అధ్యక్షులు భీమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్పల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ.. వీవోఏలకు ఉద్యోగభద్రత కల్పించాలని పీఎఫ్, ఈఎస్ఐ వంటి చట్టబద్ధమైన సౌకర్యాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నా శిబిరానికి పేట తాసిల్దార్ దానయ్య వచ్చిన తర్వాత వివిధ డిమాండ్లతో వినతిపత్రాన్ని సమర్పించారు.

# నడిగడ్డ ప్రాంతంలో బహుజనుల రాజ్యం తీసుకురావాలి

- చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్



నవతెలంగాణ -గట్టు

రాబోయే రోజుల్లో బహుజన రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర ప్రారంభించినట్లు అన్నారు. మండలంలోని నడిగడ్డ హ క్కుల పోరాటసమితి జిల్లా చైర్మన్ గొంగళ్లరంజిత్ కుమార్‌ఆధ్వర్యంలో కొనసాగు తు న్న రెండోరోజు నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర మండలంలోని శనివారం ఉద యం చాగదోణ, కొత్తపల్లి, మల్లంపల్లి, బలిగేర, మాచర్ల వరకు పాదయాత్ర కొన సాగింది. మాచర్లలో మధ్యాహ్నం భోజనం విరామం తర్వాత సాయంత్రం యల్లం దొడ్డి, గట్టు మండల కేంద్రానికి చేరింది. అలాగే నడిగడ్డ ఆత్మగౌరవ పాదయా త్రలో భాగంగా కొత్తపల్లిగ్రామానికి విచ్చేసిన సందర్భంగా గొంగళ్ల రంజిత్‌కు మార్‌కి గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని తిలకందిద్ది హారతులు పట్టి స్వాగతం పలికారు. యల్లందొడి శివారులోని రైతులతో మాట్లాడుతూ.. వ్యవసాయరంగానికి సం బంధించిన అంశాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతు లు, గొర్రెలకాపరులతో మమేకం కాగా ఆయనకు వారి గోసలను చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. ఈ నడిగడ్డ ప్రాంతంలో 70 సంవత్సరాల నుంచి ఒక కుటుంబ పాలనలో నలిగిపోయిన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ పేదవర్గాలను చైతన్యం చేయడానికి గ్రామ గ్రామాన ప్రజలను ఐక్య మత్యం చేయడానికి నడిగడ్డహక్కుల పోరాటసమితి ఆధ్వర్యంలో ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకగా ముందుండి పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న, వీరేష్, నాగేష్, వామన్ పల్లి, రంగస్వామి, పరుషరాముడు, గట్టు మండల అధ్యక్షుడు బలరాం, ఉపాధ్యక్షుడు దయాకర్, కార్యదర్శి నరేష్, నర్సింహులు, హనుమంతు, మల్దకల్, హనుమేష్, ఆలూరు వెంకట్రాములు, జమ్మన్న, రఘుపతి, మల్దకల్, మిన్నన్న, మహ్మద్, రాముడు, ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, ఉపాధ్యక్షుడు మునెప్ప, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, ఉపా ధ్యక్షుడు ప్రేమ్ రాజ్, కార్యదర్శి తిమ్మప్ప, రమేష్, గోపాల్, బాస్ అంజి, చిన్న రాముడు, లక్ష్మన్న, తిమ్మప్ప, ఆశన్న, నేతన్న, భూపతి నాయుడు, అంజి, భీమన్ గౌడ్, ఏసు, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు రుణాలు చెల్లించాలి

- చైర్మన్ లక్ష్మి కాంత్ రెడ్డి



నవతెలంగాణ-నర్వ

పీఏసీఎస్ మండలపరిధిలో రుణాలు పొందినటువంటి ఆయా గ్రామాల రైతులు సొంతంగా ముందుకొచ్చి రుణాలను చెల్లించి సొసైటీ అభివృద్ధికి చేయా లని పీఏసీఎస్ చైర్మన్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి సూచించారు. శనివారం రైతులకు రుణాలను చెల్లించడం ద్వారా కల్పించే వెసులుబాటులను వివరించారు. గతంలో తీసుకు న్న రుణాలను ఇంతకుముందు పూర్తిగా అదించాల్సి ఉండగా, ఇప్పుడు డీసీసీబీ చైర్మన్, మేనేజర్లతో చర్చించి కొంతమేరకు రుణాలను తగ్గించి కట్టేందుకు చర్చించారు. వారు దానికి అంగీకరించి కొంతమేరకు మినహాయించి మిగతా రు ణాలను చెల్లించాలని సూచించారు. ఈ వెసులుబాటును ప్రతిఒక్కరూ వినియో గించుకొని తీసుకున్న రుణాలను తక్షణమే చెల్లించాలన్నారు. ఈ అవకాశాన్ని ఆ గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రుణాల వసూళ్ల విషయంలో జిల్లాలోని నర్వ సొసైటీ ముందుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని మండల కేంద్రంలో గోదాంను నిర్మించుకునేందుకు రూ 2.52 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. డీసీసీబీ చైర్మన్‌కి సొసైటీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. రుణాలు చెల్లించిన నర్వ, రాయికోడు, లంకాల, రాంపూర్, లక్కరుదొడ్డి, జంగం రెడ్డిపల్లి గ్రామాల రైతులను చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు ఎల్.రాములునాయక్, డీసీసీబీ బ్యాంకు ఆత్మకూరు బ్రాంచ్ మేనేజర్ గోపాల్, నర్వ సంఘం సూపర్వైజర్ రాఘవేందర్, సురేష్, ఆయాగ్రామాల రైతులు, కృష్ణయ్య, వెంకటరెడ్డి, కట్ట నరసింహులు, ఆటో మధు, గోపాల్ రెడ్డి, కట్ట కురుమూర్తి, కిష్టారెడ్డి, అజిత్ సింహారెడ్డి, కురువ వెంకటన్న, నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్ జబ్బర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే ధ్యేయం

- హెచ్ఎం రేవతి

**ధరూర్ :** మండల పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రేవతి ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో పాఠశా లల్లో చదివే విద్యార్థుల, తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంచేలా ప్రభుత్వం యోచి స్తున్నదని, ఇందుకోసం స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీఎస్, ఎంసీతోపాటు తల్లిదం డ్రులు, ఉపాధ్యాయ సమావేశాలు నిర్వహిస్తుందని తెలిపారు. పురోగతి, హాజరు, పిల్లల ప్రవర్తన, చదువుల మూల్యాంకనం ఇతర అంశాలను తల్లిదండ్రులు నేరుగా ఉపాధ్యాయులతో చర్చించారు. పిల్లలచదువు, పరీక్షా ఫలితాలు తెలుసుకో వడం తోపాటు మధ్యాహ్న భోజనం అమలు తీరును తల్లిదండ్రులు స్వయంగా పర్యవేక్షిం చవచ్చని, దీంతో నాణ్యత మెరుగుపడే అవకాశం ఉందని హెచ్ఎం విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. ఈ సమావేశంలో ఎస్ఎంసీ చైర్మన్ సుజాత, ఉపా ధ్యాయులు కిషోర్ చంద్ర, నీలవతి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**ఊట్కూర్:** విద్యార్థులకు పాఠశాల వాతావరణం ఒత్తిడి రహితంగా ఉండాలని, ఉద్దేశంతో "నో బ్యాక్ డే" నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని నిల్‌గుర్తిలో ఎంపీ యూపీఎస్ పాఠశాలలో ప్రతి మూడో శనివారం నిర్వహిస్తున్న పేరెంట్, టీచర్స్ మీటింగ్ నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాలలో నిర్వహి స్తున్న కార్యక్రమాలు, మనఊరు- మనబడి పనుల తీరు అలాగే రాబోవు వార్షిక పరీక్షలు దృష్ట్యా విద్యార్థుల సంసిద్ధతపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే పాఠశాలలో విద్యార్థుల ఆట, పాటలతో బాల లసభ ఆహ్లా దకరంగా నిర్వహించారు. విద్యార్థులకు పాఠశాల వాతావ రణం ఒత్తిడి రహితంగా ఉండాలనే ఉద్దేశంతో శనివారం "నో బ్యాగ్ డే" నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సంపూర్ణ వికాసం సాధించడం విద్యా లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధా నో పాధ్యాయులు లక్ష్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శి జగన్‌మోహన్, పాఠశాల, చైర్మ న్లు నర్సింహులు, మక్బూల్‌ఖాన్ ఉపాధ్యాయులు పద్మ, సునీత, వెంకటప్ప, సుజా త, సలాం, లియాకత్, శ్రీనివాస్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



ఊట్కూర్‌లో..

## విగ్రహాల ఏర్పాటుకు రూ. 20వేలు విరాళం



నవ తెలంగాణ- నర్వ

రాయికోడ్ గ్రామంలో ఏర్పాటు చేయనున్న మహాత్ముల విగ్రహాల ఏర్పాటు లో తాము భాగస్వాములవుతామని ముందుకొచ్చి తనవంతు సాయంగా రూ. 20వేల రూపాయలను విరాళంగా అందజేశారు. విరాళాలు అందజేసిన వారికి, విగ్రహ ఏర్పాటుకమిటీ సభ్యులను సన్మానించి ప్రోత్సహించేందుకు షీల్డ్‌లు, శాలువాలు, ఇతర వాటికి 20వేలు విరాళాన్ని మండల కాంగ్రెస్ తరపున అం దజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాకిటి శ్రీహరి, జిల్లా సీనియర్ నాయకులు డీ కృష్ణా రెడ్డి, నాయ కులు పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ నాగన్నగారి శ్రీనివా స్‌రెడ్డి, మండల అధ్యక్షుడు చెన్నయ్య సాగర్, ఉపాధ్యక్షుడు శరణప్ప, మండల నాయకులు వివే కవర్ధన్‌రెడ్డిలకు విగ్రహ నిర్మాణ కమిటీ తరపున ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు, ఉప్పరి రవికుమార్, పి రవికు మార్, ఎం శంకర్, మ్యాథరి గోపాల్, ఎం.ఆనంద్ మేస్త్రి తదితరులు ఉన్నారు.

## ఉపాధి పనుల పరిశీలన



నవ తెలంగాణ - గట్టు

మండలంలో పరిధిలోని ఆలూరు గ్రామంలో శనివారం ఉపాధిపనులను జెడ్పీసీఈవో విజయనాయక్ పరిశీలించారు. అనంతరం కూలీలతో మాట్లాడు తూ ఉపాధిహామీ పథకం కింద ఎంతమంది పనికి వస్తున్నారు అడిగి తెలుసు కున్నారు. అంతే కాకుండా వారికి రోజుకు ఎంత కూలి ఇస్తున్నారని కూలీలతో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం అరగిద్దలో ఉన్న నర్సరీ పరిశీలించా రు. అనంతరం మనఊరు -మనమనబడి కార్యక్రమంలోని స్కూల్లో సందర్శిం చారు. కార్యక్రమంలోని ఏపీవో ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## దంచి కొట్టిన వడగళ్ల వాన

నవ తెలంగాణ- నర్వ

నారాయణపేట జిల్లాల్లో వడగళ్ల వాన దంచి కొట్టింది. దాదాపు గంటకు పైగా ఏకధాటిగా వర్షం కురిసింది. ఇంకా పలు చోట్లవర్షం కురుస్తూనే ఉంది. శనివారం మధ్యాహ్నం 2 గంటల తరువాత వాతావరణం ఒక్కసారిగా మారింది. అప్పటి వరకు ఎండ దంచి కొట్టింది. ఈ తరువాత వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. అకాశం మబ్బులు కమ్మింది. నారాయణ పేట ఉమ్మడి జిల్లాలోని మండలంకేంద్రంతోపాటు రాయికోడ్, జక్కన్నపల్లి, రాజుపల్లి గ్రామాలతోపాటు మక్తల్, ఉట్కూర్, మండలాలలో పలు గ్రామాల్లో వడగళ్లు పడ్డాయి. గాలి దుమారం లేచింది. మరోవైపు ఈ వర్షాలు మామిడితోపాటు వరి పంటకు నష్టం చేకూర్చే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటలను పరిశీలించి సహాయాన్ని అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతన్నారు.

## ఐకేపీ, వీవోఏలకు రూ. 26వేలు వేతనమివ్వాలి



నవతెలంగాణ -ధరూర్

ఐకేపీ, వీవోఏలకు కనీస వేతనం రూ. 26వేల రూపాయలు ఉద్యోగ భద్రత, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, మూడు రోజుల సమ్మెలో భాగంగా శనివారం కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష కార్య దర్శులు డ్యామ్ అంజి, రాధమ్మ, జిల్లా నాయకులు తిమ్మప్ప, సురేష్, రాధమ్మ, అపర్ణ, నాగరాజు, మహేంద్ర, ప్రకాష్, కృష్ణారావు, కృష్ణ, కాంతు, మహేష్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ, జయన్న తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసిత రైతులు సహకరించాలి

నవతెలంగాణ- ధరూర్

చిన్నోనిపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణ పెండింగ్ పనులు పూర్తి చేయ డానికి నిర్వాసిత రైతులు ప్రభుత్వానికి సహకరించాలని ఆర్డీవో రాము లు అన్నారు. శనివారం ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల స మావేశంలో ఆయన మాట్లాడుతూ.. చిన్నోనిపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పెం డింగ్ పనులు ఇప్పటికే 90 శాతం పూర్తి అయ్యాయని తెలిపారు. నిర్వా సిత రైతులకు ఆర్అండ్ఆర్ పనులు పూర్తి చేయుటకు చర్యలు చేపడుతునట్లు తెలి పారు. కోర్టు ఆదేశాల ప్రకారం రైతులకు నష్టపరిహారం చెల్లించడం జరి గింద ని తెలిపారు. చిన్నోనిపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణ పెండింగ్ పనులలో రైతులు సహకరిస్తే రిజర్వాయర్ పనులు మిగతా 10శాతంపనులు పూర్తి చే యడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇందుకు రైతులు సహ కరించాలన్నారు. నిర్వాసిత రైతులను ఊరు ఖాళీ చేయిస్తున్నామని పుకార్లు నమ్మవద్దని ఆర్డీవో తెలిపారు. నీటి పారుదల శాఖ ఈ ఈ రహీముద్దీన్ మాట్లాడుతూ.. సప్లమెం టేషన్ రిజర్వాయర్‌గా చిన్నోనిపల్లి రిజర్వాయర్ ఏర్పాటుచేయడం జరిగింద న్నారు. ఈ రిజర్వాయర్ కింద 3ఎకరాలు ఆయకట్టు ఏర్పాటు చేసి ఆర్డీఎస్ నె ట్టెం పాడు భూములకు నీరుఅందజేసేలా డిజైన్ రూపొందించినట్లు తెలిపారు.

## ఊర పందులు చనిపోయిన పట్టించుకోరా?

- వాసనతో ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు

నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలంలోని అవంచలో ఊర పందులు చనిపోవడంతో సమీపంలో నివసిస్తున్న గ్రామస్తులు వాసన తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. గత కొన్నాళ్లుగా గ్రామాల్లో ఊర పందులు విచ్చలవిడిగా తిరుగుతూ సమీప వ్యవసాయ పొలాల్లో ఏమీ తిని వస్తున్నా యో కానీ గ్రామంలో వచ్చి చనిపోతున్నాయని పందులను తీసివేయకపోవడంతో వాసనతో అవస్థలు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఊర పందులను గ్రామం వెలుపల షెడ్డు ఏర్పాటు చేసుకోవచ్చు అని అధికారులు చెబుతున్న స్థానిక పంచాయతీ కార్యదర్శి పట్టించుకోకపోవడంతో గ్రామంలో చనిపోయిన ఊరపందులు అలానే పడిఉన్నాయి. చనిపోయిన ఊరపందుల ను రెండు రోజులుగా తొలగించకపోవడంతో కాలనీలోని సమీప ఇండ్లలో నివసిస్తున్న వారు వాసనకు ఇబ్బంది పడుతున్నారు. గ్రామంలో ఊర పందులతో పిల్లలు, పెద్దలు ఇబ్బందులు పడుతున్నారని, అదేవిధంగా సమీప వ్యవసాయ పొలాలకు వచ్చి పంట నాశనం చేస్తున్నాయని రైతులు పలుమార్లు పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లిన ఇప్పుడు అప్పుడు అంటూ కాలయాపన చేస్తూ పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా ఊరపందులను తరలించాలని గ్రామస్తులు, రైతులు కోరుతున్నారు.